

హైదరాబాద్ వార్త

# సిఎన్‌జీ దోపిడీ

**కొలతల్లోనూ మోసాలు..** మరోవైపు సీఎన్‌జి కొలతల్లోనూ మోసాలు ఉన్నట్లు వాహనదా రులు ఆరోపిస్తు న్నారు. ఒకకిలో సిఎన్‌జీ కొనుగోలు చేస్తే 850 గ్రాములవరకే లభిస్తుం దని పేర్కొంటున్నారు. ఆటోడ్రైవర్లు 4కిలోల సిఎన్‌జీని కొనుగోలు చేస్తే 300గ్రాము లకుపైగా తగ్గి సున్నారు. సాధారణంగా పెట్రోల్, డీజీల్ బంకుల్లో తూకాల్లో మో సాలు ఉన్నట్లుగానే సిఎన్‌జీ బం కుల్లోనూ మోసాలు ఉన్నట్లు ఆటో సంఘాలు ఆందోళన చేస్తున్నాయి.

అరకొర సరఫరా.. గ్రేటర్‌లో డిమాండ్‌కు తగిన బంకులు,సిఎన్‌జీ సరఫరా లేక తీవ్రమైన కొరత నెలకొంటుంది. శామీర్‌పేట్‌లో మదర్‌స్టేషన్‌ను నిర్మించి అందుబాటులోకి తెచ్చినప్పటికీ గ్రిడ్ నుంచి గ్యాస్ కొరత ఫలితంగా స్టేషన్‌కు డిమాండ్‌కు తగ్గ సరఫరా లేదు. వాస్తవంగా హైదరాబాద్ నగరంలో ప్రజారవాణాకు వినియోగించే 85వేల ఆటోలు,7500 బస్సులు, 2లక్షల కార్లు, క్యాబ్‌లు, ట్యాక్సీలు కలిపి రోజుకు సగటున 8లక్షలకిలోల సీఎన్జీ అవసరమని అంచనా. కానీ డిమాండ్‌కు తగ్గట్లుగా సరఫరా లేకపోవడంతో వాహనదారులకు ఇబ్బందులు తప్పడంలేదు.

### కొరత పేరుతో సాధారణ ఛార్జీలపై అదనపు వసూలు
### ప్రతికిలోకు రూ.10 అదనంగా చెల్లించాల్సిందే
### కొలతల్లోనూ మోసం చేస్తున్న యజమానులు
### పట్టించుకోని తూనికలు, కొలతలశాఖ అధికారులు



హైదరాబాద్, నవంబర్ 16, ప్రభాతవార్త: మహానగరంలో సిఎన్జీ దోపిడీ తారాస్థాయికి చేరింది. పెట్రోల్, డీజీల్ ధరలను సాకుగా చేసుకుని సీఎన్జీ బంకులు అడ్డగోలు దోపిడీకి తెరలేపాయి. కొరత తీవ్రంగా ఉందంటూ వినియోగదారుల జేబులు లూటీ చేస్తున్నారు. ఒక కిలో సీఎన్జీపైన రూ.10అదనంగా దండుకుంటున్నారు. దీంతో ఆటోవాలాలే తీవ్రంగా నష్టపోతున్నారు. అక్రమ వసూళ్లపై నిలదీసే వినియోగదారులకు కొరత ఉంది.. స్టాక్ లేదంటూ చేతులెత్తేస్తున్నారు. దీంతో వినియోగదారులు తప్పనిసరిగా అదనంగా చెల్లించుకోవాల్సి వస్తోంది. నగరంలో గత కొంత కాలంగా ఈఅక్రమ దందా యథేచ్ఛగా కొనసాగుతున్నప్పటికీ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం గమనార్హం. గ్రేటర్‌లో సుమారు 25 కంప్రెస్ట్ నేచురల్ గ్యాస్ (సీఎన్‌జీ) బంకులు ఉన్నాయి. ఒక్కోబంకు ద్వారా 6వేల కిలోల వరకు విక్రయించే సామర్థ్యం ఉంది. కానీ డిమాండ్‌కు తగినంత అదుబాటులో లేకపోవడంతో 3వేల నుంచి 4వేల వరకు విక్రయి స్తున్నారు. ప్రస్తుతం నగరంలో కిలో సీఎన్జీ రూ.90చొప్పున లభిస్తోంది. కానీ బంకుల నిర్వాహకులు దీనికి మరో రూ.10అదనంగా వసూలు చేస్తున్నారు. నగరంలోని నాగోల్, లక్డీకపూల్, సికింద్రాబాద్, బోయిన్‌పల్లి, మియాపూర్, అల్వాల్, ఉప్పర్‌పల్లి తదితర ప్రాంతాల్లో సీఎన్‌జీ బంకుల్లో అదనపు వసూళ్ల పర్వం కొనసాగుతుందని పలువురు ఆటోవాలాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గ్రేటర్‌లో ప్రస్తుతం 1.40లలక్షల ఆటో రిక్షా లు ఉన్నాయి. వీటిలో 80వేలకు పైగా సీఎన్‌జీపైనే ఆధారపడి తిరుగుతు న్నాయి. మరోవైపు సుమారు 2లక్షలకు పైగా కార్లు సీఎన్‌జీ వినియోగి స్తున్నాయి. డిమాండ్‌కు తగిన విధంగా సరఫరా లేకపోవడం వల్ల బంకుల వద్ద రాత్రింబవళ్లు రద్దీ కనిపిస్తుంది. బంకుల నిర్వాహకులకు ఈడిమండ్ ఒక అవకాశంగా మారింది. బదీంతో అక్రమార్జనకు తెరలేపారు. సాధార ణంగా ఒక ఆటో సిఎన్జీకిట్‌కు 4కిలోల సామర్థ్యం మాత్రమే ఉంటుంది. సిఎన్‌జీ నింపుకునన ప్రతిసారి రూ.40చొప్పున అదనంగా చెల్లించాల్సి వస్తుందని ఆటోడ్రైవర్లు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇకకార్లలోని ట్యాంకర్ల సామర్థ్యం 10కిలోలవరకు ఉంటుంది. కానీ 8కిలోలే నింపుతారు.

# జనసంద్రంగా మారిన పద్మాలయ స్టూడియోస్

### అభిమాన నటుడిని చూసేందుకు
### భారీగా తరలివచ్చిన అభిమానులు
### ఉదయం 8గంటల నుంచి మధ్యాహ్నం 1వరకు సందర్శనకు అనుమతి
### జూబ్లీహిల్స్ మహాప్రస్థానంలో ముగిసిన అంత్యక్రియలు



హైదరాబాద్, నవంబర్ 16, ప్రభాతవార్త: తమ అభిమాన నటుడిని చూసేందుకు సూపర్‌స్టార్ కృష్ణ అభిమానులు పెద్దఎత్తున హైదరాబాద్‌కు చేరుకున్నారు. కృష్ణ పార్థివ దేహాన్ని అభి మానుల సందర్శనార్థం ఉదయం 8గంటల నుంచి మధ్యాహ్నం 1గంట వరకు జూబ్లీహిల్స్ లోని పద్మాలయా స్టూడియోలో ఉంచారు. దీంతో రెండు తెలుగు రాష్ట్రాల నుంచి అభిమా నులు పెద్దఎత్తున తరలిరావడంతో స్టూడి యో పరిసర ప్రాంతమంతా కిక్కిరిసిపోయింది. ఉదయం8గంటల నుంచి మధ్యాహ్నం1 వరకు అభిమానులు నివాళ్ల అర్పించేందుకు అవకాశం కల్పించారు. ఈ సందర్భంగా అభిమానులు కృష్ణ ఫోటోలతో కూడిన జెండాలు, ప్లకార్డులుతో అభిమా నులు సూపర్‌స్టార్ కృష్ణ అమర్ రహే అంటూ నినాదాలు చేశారు. అనం తరం మధ్యాహ్నం 2.30 గంటలకు ప్రారంభమైన అంతిమయాత్ర సాయంత్రం మహాప్రస్థానంలో హీరో మహేష్‌బాబు అత్యక్రియలు నిర్వహించడంతో ముగిసింది.

## వృధాగా మూత్ర శాలలు



చార్మినార్ వద్ద వృధా పడి ఉన్న మూత్ర శాలలు

చార్మినార్, నవంబరు 16 ప్రభాతవార్త : జిహెచ్ఎంసి చార్మినార్ జోన్ అధికారులు దాదాపు నాలుగు సంవత్సరాలు క్రితం చార్మినార్‌కు ఎదురుగా మహిళలు కోసం ఏర్పాటు చేసిన మూత్ర శాలలు గత కొంత కాలం నుంచి వృధా పడి ఉన్నాయి. మూత్ర శాలలు ముందు బారికేడ్లు ఉండటం వల్ల మూత్ర శాలలకు వెళ్లటానికి రహదారి లేదు. మూత్ర శాలలకు రహదారి లేనందున వృధా పడి ఉన్నాయి. నిత్యం వేలాది మంది మహిళా పర్యాటకులు, బాలికలు చార్మినార్‌ను తిలకించటానికి వస్తుంటారు. అధికారులు వెంటనే స్పందించి చార్మినార్‌కు ఎదురుగా ఏర్పాటు చేసిన మూత్ర శాలలకు వెళ్లే రహదారిలో బారికేడ్లు తొలగించాలని ప్రజలు కోరుతున్నారు.

## గంజాయి విక్రేతపై పీడీయాక్టు



మీడియాకు వివరాలు
వెల్లడిస్తున్న ఎక్సైజ్ సూపరింటెండెంట్ విజయ్ భాస్కర్

మూసాపేట, నవంబర్ 16, ప్రభాతవార్త : గుట్టుగా గంజాయి విక్రయిస్తున్న ఓ మహిళపై బాలానగర్ ఎక్సైజ్ పోలీసులు పీడీ కేసు నమోదు చేశారు. ఎక్సైజ్ సూపరింటెండెంట్ విజయ్ భాస్కర్ బుధవారం వివరాలను వెల్లడించారు. ఫతేనగర్ పార్థివాడకు చెందిన కలివాల మంజు (40) గంజాయి, నిషేధిత మత్తు పదార్థాలను విక్రయిస్తూ పలుమార్లు పోలీసులకు చిక్కింది. మంజుపై ఇప్పటికే పలు సెక్షన్ల కింద ఏడు కేసులు నమోదు కాగా, ఐదు సార్లు తహశీల్దార్ దగ్గర బైండోవర్ చేసి 7లక్షల జరిమాన విధించారు. ఐనా తన ప్రవర్తన మార్చు కోకుండా తరచూ గంజాయి అమ్మడమే కాకుండా తన కుటుంబ సభ్యులను కూడా గంజాయి విక్రయం వృత్తిలోకి దించింది. నేరాలకు పాల్పడుతుండటంతో మంజుపై పీడీ యాక్ట్ నమోదు చేసి కఠిన కారాగార శిక్ష పడేట్లు చేసినట్లు ఎక్సైజ్ సూపరింటెం డెంట్ విజయ్ భాస్కర్ తెలిపారు. గంజాయి విక్రయిస్తున్న మంజు తన ఇద్దరు కుమారులు, కూతురు, అల్లుడిపై కేసు నమోదు చేసి అరెస్టు చేశామని తెలిపారు. మాదక ద్రవ్యాలకు అలవాటుపడకుండా ప్రజారోగ్యం దృష్ట్యా ఎవరి దగ్గరైన నిషేధిత మత్తు పదార్థాలు ఉన్నట్లు తెలిస్తే పౌరులు పోలీసు లకు సమాచారం అందించాలని కోరారు. మత్తు పదార్థాలు క్రయ విక్రయాలకు పాల్పడేవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

## కాలేజిలో మౌలిక వసతులు కల్పించాలి



పీజీ కాలేజ వద్ద ఆందోళణ చేస్తున్న విద్యార్థులు

బేగంపేట నవంబరు 16, ప్రభాతవార్త : సికింద్రాబాద్ పీజీ కాలేజీలో మౌలిక వసతులు కల్పించాలంటూ బుధవారం పీడిఎస్‌యూ,ఎంఎస్ఎఫ్‌ల ఆధ్వ ర్యంలో భాను నాయకత్వంలో ఆందోళన కార్యక్రమం నిర్వహించారు. యూనివర్సిటీ పీజీ కాలేజీలో విద్యార్థులకు హాస్టల్ వసతి కల్పించాలని డిమాండ్ చేసారు.కాలేజీలో చదువుతున్న విద్యార్థులు బయట ప్రైవేటు హాస్టల్స్‌లో ఉండాలంటే రూ 10,000లు ఖర్చు అవుతుందని,ప్రభుత్వం తక్షణమే విద్యార్థుల వసతి కోసం నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేసారు. ఈ ఆందోళణ కార్యక్రమంలో పీజీ కాలేజీ ప్రశిడెంట్ కావ్య,మౌనిక లావణ్య, శివకుమార్, చంద్రశేఖర్, వేణుగోపాల్, నందిని, నరేష్, శ్రీచందన, ఆదిత్య చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

**విద్యార్థులకు సంఘీభావం తెలిపిన కాంగ్రెస్‌నేత శీలం..** పీజీ కళాశాలలో విద్యా ర్థులకు మౌలిక వసతులు కల్పించడంలో ప్రభుత్వం విఫలమైందని తెలంగాణ కాంగ్రెస్ కమిటీ సెక్రటరీ శీలం ప్రభాకర్ డిమాండ్ చేసారు. బుధవారం ఆయన పీజీ కాలేజి వద్ద ఆందోళణ నిర్వహిస్తున్న విద్యార్థులకు తన మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేజీ టు పీజీ వరకు ఉచిత విద్యను అందిస్తామని హామీ ఇచ్చిన రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు కనీస సౌకర్యాలు కల్పించడంలో కూడా ఘోరంగా విఫలమైంద న్నారు. వెంటనే విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని శీలం డిమాండ్ చేసారు.

## అయ్యప్ప స్వామి దేవాలయంలో ప్రారంభమైన మండల పూజ



భిక్ష స్వీకరిస్తున్న అయ్యప్ప స్వాములు

కెపిహెచ్‌బి కాలనీ, నవంబర్ 16, ప్రభాతవార్త : కూకట్‌పల్లి వివేకానందనగర్ కాలనీలో గల అయ్యప్ప స్వామి దేవాల యంలో బుధవారం మండల పూజ వేడుకలు కన్నులపండువగా ప్రారంభమయ్యాయి. అఖిల భారత అయ్యప్ప సేవా సమితి ప్రధాన కార్యదర్శి అరుణ్‌గురుస్వామి కరకలములచే ఆలయ చైర్మన్, తెలంగాణ తిరులమ తిరుపతి దేవస్థానం బోర్డు మెంబర్ వద్దేపల్లి రాజేశ్వరరావు ఆధ్వర్యంలో మండల పూజా కార్యక్రమంలో భాగంగా ధ్వజారోహణ, అయ్యప్ప మాల ధరిం చిన స్వాములకు అన్నసమారాధన, సాయంత్రం పడిపూజ, అల్పాహారం వంటి కార్యక్రమాలు చేపట్టారు. గత 30 సంవత్సరాలుగా అయ్యప్ప దేవాలయం ఆవరణలో అయ్యప్ప స్వాముల సౌకర్యార్థం అప్పటి ఆలయ కమిటీ చైర్మన్ వద్దేపల్లి నర్సింగరావు ఆధ్వర్యంలో అన్నసమారాధన కార్యక్ర మం నిర్వహిస్తూ వస్తున్నారు. ప్రతి సంవత్సరం మండల పూజ కార్యక్రమంలో భాగంగా ఆలయ ప్రాంగణంలో మహా పడిపూజ కార్యక్రమాలతో పాటు 18 కలశాల పూజ తదితర కార్యక్రమాలు నిర్వహిస్తూ వస్తున్నారు. ఈ సంవత్సరం కూడా ఎప్పటిలాగే మండల పూజా కార్యక్రమాలు బుధవారం నుండి డిసెంబర్ 31వ తేదీ వరకు అయ్యప్ప స్వాములకు ప్రతిరోజు బిక్ష కార్యక్ర మంతో పాటు స్వాములకు సాయంత్రం అల్పాహారం భజన తదితర కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ వద్దేపల్లి రాజేశ్వరరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో అర్చకులు, అయ్యప్ప స్వాములు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

### బంగారు బాతుల్లా అక్రమ నిర్మాణాలు..
### బల్దియాను దోచేస్తున్న వాళ్లిద్దరు

25,26 సర్కిళ్ళ అసిస్టెంట్ సిటీ ప్లానర్(ఏసీపీ) కార్యాలయల్లో కీలక బాధ్యతలు నిర్వహిస్తోన్న ఓ ఇద్దరు అవినీతి ఘనాపాటీలు అక్రమ బహుళఅంతస్తుల భవనం వద్ద రూ. ఐదు లక్షలకు తగ్గకుండా మామూళ్ళు, ఇక పెద్ద పెద్ద భవనాలు , అక్రమ కమర్షియల్ నిర్మాణాలు అయితే రూ. పది లక్షల నుంచి రూ. 20 లక్షలకు పైగా నిర్మాణ దారులు, బిల్డర్ల వద్ద అక్రమ వసూళ్ళను వసూలు చేయిస్తున్నారన్న ప్రచారం కూడా సాగుతోంది. ఇక్కడ కీలక బాధ్యతల్ని నిర్వహిస్తున్న కొందరు టౌన్‌ప్లానింగ్ అధికారులు టీపీఎస్‌లు, మధ్యవర్తులు, లైసెన్స్ ప్లానర్లతో అక్రమ వసూళ్ళు చేయిస్తూ అక్రమ నిర్మాణాలపై ఎలాంటి చర్యలు తీసుకోవడంలేదు. కుత్బుల్లాపూర్, గాజుల రామారం ప్రాంతాల్లో జి ప్లస్ టూ వరకు భవన నిర్మాణాలకు అనుమతి తీసుకుని అనేక మంది కొందరు టౌన్‌ప్లానింగ్ అధికారుల అండదండలతో నిబంధనలకు విరుద్ధంగా ఐదారు అంతస్తులు నిర్మిన్నారు. అక్రమ కట్టడాలను అడ్డుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన న్యాక్‌బృందం అసలు పనిచేస్తోందా అనే అనుమానం కలుగక మానదు. అనేక ప్రాంతాల్లో వ్యక్తిగత గృహ నిర్మాణాలతో పాటు వ్యాపార, వాణిజ్య సముదాయాలు, అపార్ట్‌మెంట్లు పెద్దఎత్తున కొనసాగుతున్నాయి. దీంతో అధిక శాతం నిబంధనల్ని ఉల్లంఘిస్తూ నిర్మిస్తున్నవే. అక్రమ నిర్మాణాలను నిరోధించాలని ఓ వైపు రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేస్తుంటే మరో వైపు కొందరు అవినీతి అధికారులు నీరుగార్చుతున్నారు. మామూళ్ళను దండుకుంటూ తమకేమి పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి.

# ఏసీబీ, విజిలెన్స్ విభాగాలు ఎక్కడ..?

- పిచ్చుకలపై బ్రహ్మాస్త్రాలు, రాబందులను వదిలేస్తున్న వైనం
- అవినీతిలో రికార్డు సృష్టిస్తోన్న 25, 26 సర్కిళ్ల ఎసిపి కార్యాలయాలు




బాలానగర్ జోన్ ప్రతినిధి, నవంబరు 16 ప్రభాతవార్త: జిహెచ్ ఎంసిలో అవినీతి, అక్రమాలను వెలికి తీయాల్సిన అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ), రాష్ట్ర విజిలెన్స్ విభాగాలు అంటూ ఉన్నాయో లేదో తెలియని పరిస్థితి నెలకొంది. అప్పుడప్పుడు ఉద్యోగులు, కిందిస్థాయి అధికారులపై దాడులు, విచారణ చేపడుతున్న ఏసీబీ, విజిలెన్స్ విభాగాల అధికారులు రూ.కోట్ల ప్రభుత్వ ఆదాయాన్ని కొల్లకొడుతున్న అవినీతి తిమింగలాలపై దృష్టిసారించడంలేదు. మామూళ్ళ కోసం ముప్పు తిప్పలు పెడుతున్న అక్రమార్కులపై నిఘా పెట్టకపోవడం వల్ల ఈ విభాగాలపై ప్రజలకు నమ్మకం సన్నగిల్లుతోంది. జిహెచ్ఎంసి 25, 26 సర్కిళ్ళలో కొందరు అధికారులు మామూళ్ళు ఇస్తేనే పనులు చేస్తూ ఇవ్వకుంటే ఏవేవో చాకులు చూపిస్తూ పగలే చుక్కలు చూపిస్తున్నారు. ఇళ్ళ నిర్మాణ అనుమతులకు అమ్యామ్యాలు ఓసీల జారీలో అవకతవకలతోపాటు అక్రమ నిర్మాణాలకు సహకరిస్తూ అసిస్టెంట్ సిటీ ప్లానర్లు, సర్కిళ్ళలో కీలక బాధ్యతల్ని నిర్వహిస్తోన్న కొందరు అధికారులు ఇష్టారాజ్యంగా అక్రమాలకు పాల్పడుతున్నారనే ఆరోపణలు ఉన్నాయి. కొందరు అధికారులు అనేక అక్రమాలకు పాల్పడుతూ గ్రేటర్ ఆదాయాన్ని కొల్లకొడుతూ భారీగా అక్రమ సొమ్ము కూడబెట్టు కుంటూ ఆదాయానికి మించి ఆస్తులు రూ.కోట్లలో కూడబెట్టారనే ఆరోపణలు ఉన్నాయి. కాని వారిపై ఇప్పటి వరకు ఏసీబీ నిఘా కాని విజిలెన్స్ విభాగం అధికారులు నిఘా పెట్టడంలో ఘోరంగా విఫలమవుతున్నారు. ఇంత అవినీతి జరుగుతున్న విషయం ఈ విభాగాలకు తెలిసినా తమకేమి పట్టనట్టుగా వ్యవహరిస్తూ కార్యాలయా లకే పరిమితమయ్యారని పలువురు విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా అక్రమార్కులపై ఏసీబీ, రాష్ట్ర విజిలెన్స్ ఉన్నతాధికారులు దృష్టి సారించకపోతే రాను రాను ఈ విభాగాలు అసలు ఉన్నాయా అనే అనుమానం కలిగించకమానదు.

**ఓసీల జారీలో అంతులేని అక్రమాలు..డీసీలు, ఏసీపీల ఇష్టారాజ్యం**

25,26 కుత్బుల్లాపూర్, గాజుల రామారం సర్కిళ్ళ అసిస్టెంట్ సిటీ ప్లానర్ల (ఏసీపీ) కార్యా లయాల్లో కీలక బాధ్యతల్ని నిర్వహిస్తోన్న ఓ ఇద్దరు అధికారులకు భవన నిర్మాణ నిబంధనలు పాటించని బహుళఅంతస్తులు, కమర్షియల్ భవనాలు రూ.కోట్లు కురిపిస్తున్నాయి. అదే విధంగా ఓసీల జారీలో అందిన మేర దండుకుంటున్నారు. ఓసీల జారీలో డిప్యూటీ కమిషనర్లు కూడా తమ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. నిబంధనలు పాటించకుండా నిర్మాణం అయిన భవనాలకు ఓసీల జారీ చేస్తున్నట్లు సదరు అధికారులపై ఆరోపణలు ఉన్నాయి. నిర్మాణం పూర్తయ్యాక ప్రణాళిక (ప్లాన్ ప్రకారం) ఉన్నాయా లేవా అనే విషయాలను పరిగణలోకి తీసుకోకుండానే నివాసయోగ్య పత్రాలను జారీచేస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. కొందరు టౌన్‌ప్లానింగ్ అధికారులు బిల్డర్లు, యజమానుల నుంచి ముడుపులు తీసుకుని సెట్ బ్యాక్‌లేని ఇళ్ళకు, నిబంధనలు పాటించని వారికి ఓకే చెబుతున్నారు. తీసుకున్న అనుమతుల ప్రకారం భవన నిర్మాణం అయిందా, లేదా అన్న విషయాన్ని క్షేత్రస్థాయిలో తనిఖీ చేసుకున్న తర్వాతే డిప్యూటీ కమిషనర్లతో పాటు టౌన్‌ప్లానింగ్అధికారులు ఆక్యుపెన్సీ సర్టిఫికెట్లు జారీ చేయాల్సి ఉంటుంది. ఓ వైపు నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన భవనాలకు ఓసీలు జారీ అవుతుండగా మరో వైపు ఓసీలు జారి అయిన భవనాలపై అదనంగా రెండు మూడు అంతస్తులను బిల్డర్లు నిర్మిస్తున్నా ఏసీపీలు కాని టీపీఎస్‌లు అడ్డుకోకుండా తమ వంతు సహకారం అందిస్తు న్నారు. అనేక ప్రాంతాల్లో బహుళ అంతస్తుల భవనాలకు ఆక్యుపెన్సీ సర్టిఫికెట్లు జారీ అయిన తర్వాత భవనంపై భాగంలో మళ్లీ అక్రమనిర్మాణాలు యధేచ్ఛగా కొనసాగుతున్నాయి.

## ఇంటి తాళం పగులగొట్టి రూ.4.20లక్షలు చోరీ

పేట్‌బషీరాబాద్, నవంబర్ 16 ప్రభాతవార్త: గుర్తు తెలియని వ్యక్తులు ఇంటి తాళం పగు లగొట్టి నగదు అపహరించిన సంఘ టన బుధ వారం పేట్‌బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే.. బుసా రామచంద్రం కామారెడ్డి నుంచి 4సంవత్సరాల క్రితం నగరానికి వచ్చి ప్రైవేటు ఉద్యోగం చేసుకుం టూ సుచిత్ర బౌద్ధనగర్‌లో కుటుంబంతో కలిసి నివాసం ఉంటున్నాడు. అయితే నెల క్రితం ఫ్లాట్ కొనడానికి రూ.4.20లక్షలు తీసుకు వచ్చి ఇంట్లోని బీరువాలో భద్రపరిచాడు. ఈ క్రమంలో బుధవారం రామ చంద్రం ఉద్యోగా నికి, పిల్లలు పాఠశాలకు వెళ్ళగా భార్య సుజాత గోధుమలు పట్టించడానికి మధ్యాహ్నం 12గంటల సమయంలో పిం డిగిర్నికి వెళ్ళింది.

పిండిగిర్ని నుంచి తిరిగి ఇంటికి వచ్చిన సుజాత ఇంటి తాళం పగులగొట్టి ఉం డడం గమనించి లోపలికి వెళ్ళి చూడగా బీరు వాలోని రూ.4.20 లక్షలు చోరీకి గురైనట్లు భర్తకు ఫోన్‌లో తెలిపింది. రామచంద్రం పేట్ బషీరాబాద్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

# మందుబాబులకు అడ్డా

- మందుబాబులకు అడ్డాగా మారిన గుడిమల్కాపూర్ మార్కెట్
- ఇబ్బందులు పడుతున్న వ్యాపారులు
- సిబ్బంది సహకారంతోనే మితిమీరుతున్న మందుబాబుల ఆగడాలు
- పూలమార్కెట్‌కు గేట్లను ఏర్పాటు చేయాలి
- ఫిర్యాదులు చేసినా పట్టించుకోని మార్కెట్ అధికారులు






పూలదండల షాపుల వద్ద సేదతీరుతున్న మందుబాబులు

మెహిదీపట్నం, నవంబరు 16, ప్రభాతవార్త : గుడి మల్కాపూర్ మార్కెట్ మందు బాబులకు అడ్డాగా మారింది. దీంతో వ్యాపా రులకు ఇబ్బందులు తప్పడం లేదు. మార్కెట్‌లో మందు బాబుల ఆగడాలు నిత్యకృత్యంగా మారడంతో పాటు రోజు రోజుకు మితిమీ రుతున్నాయని వ్యాపారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మార్కెట్ సిబ్బంది సహకారంతో మందుబాబులు రెచ్చిపోతు న్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. గుడిమ ల్కాపూర్ హోల్‌సేల్ మార్కెట్, పి. ఇంద్రారె డ్డి పూల మార్కెట్, రిటైల్ మార్కెట్‌లు ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు మాత్రమే కొనసాగు తుండడంతో సాయంత్రం సమయంలో మార్కెట్ యార్డు పరిసరాలు ఖాళీగా దర్శనమిస్తున్నాయి. ఇదే అనువుగా భావించిన మందుబాబులు సాయం త్రం సమయంలో యదేచ్ఛగా మద్యం సేవిస్తూ కొందరు సేదతీరు తుండగా, మరి కొందరు మాత్రం గొడవలకు దిగుతున్నారని వ్యాపారులు వాపోతున్నారు. వ్యాపార సముదాయల ముందే మందు బాబులు మలమూత్ర విసర్జనలు చేయడం తో వ్యాపారాలు చేసుకోలేక పోతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మందుబాబుల ఆగడాలపై పలుమార్లు మార్కెట్ అధికారుల కు ఫిర్యా దులు చేసినా పట్టించుకోవడం లేదని వ్యాపారులు ఆరోపిస్తున్నారు.

**సిబ్బంది సహకారంతోనే మితిమీరుతున్న మందుబాబుల ఆగడాలు.**

గుడిమ ల్కాపూర్ పి. ఇంద్రా రెడ్డి పూల మార్కెట్‌కు గేట్లు ఉన్నాలే నట్టే. మార్కె ట్‌లో వ్యాపారాలు ముగిసిన తరు వాత గేట్లను మూయాల్సి న అధికా రులు ఉన్నటు వంటి గేట్లను మూయకపోవడం, ఒక చోట మాత్రం అసలే గేటు లేకపోవడంతో మందుబాబులు యధేచ్ఛగా మార్కెట్‌లోకి వచ్చిపో తున్నారు. రిటైల్ మార్కెట్‌కు గేటును ఆనుకొని ఉన్నటువంటి ప్రహరిగోడ కూలిపోవడంతో గేటును మూయడమే మానేశారు. వీటికితోడు మార్కెట్ సిబ్బంది సహ కారం మందుబాబులకు అందుతుం డడం, అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తు న్నారని వ్యాపారులు వాపోతున్నారు. సాయంత్రం మార్కెట్‌లో విధులు నిర్వహించే సెక్యూరిటీ సిబ్బంది మార్కెట్ యార్డులో తిరగకుండ కార్యాల యానికే పరిమితం కావడం ఒక కారణమని చెబు తున్నారు. అధికారులు స్పందించి పూల మార్కె ట్‌కు గేటును ఏర్పాటు చేయడంతో పాటు మందు బాబుల కఠిచర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## కెసిఆర్ పథకాలు దేశంలోనే ఆదర్శంగా నిలిచాయి
### - ఎమ్మెల్యే సాయన్న

**కంటోన్మెంట్, నవంబర్ 16, ప్రభాతవార్త :** తెలంగాణలో ముఖ్యమంత్రి కేసిఆర్ ప్రవేశపెట్టిన దళిత బంధు, కళ్యాణ లక్ష్మీ వంవటి పథకాలు దేశంలోనే ఆదర్శంగా నిలిచాయని కంటోన్మెంట్ ఎమ్మెల్యే జి.సాయన్న తెలిపారు. బుధవారం మోండా డివిజన్‌లోని లోహియ నగర్‌లో పర్యటించి ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్నారు. బస్తీలో శుభకార్యాలు, సమావేశాలు జరుపుకునేందుకు 30 లక్షల వ్యయంతో కమ్యూనిటీ హాల్‌ను నిర్మిస్తామన్నారు. అదే విధంగా మంచినీటి ఎద్దడి నివారణకు పవర్‌బోర్‌వెల్ ఏర్పాటు చేస్తామన్నారు. పవర్ బోర్‌వెల్, సీసీ కెమరాలను ఏర్పాటు చేసేస్తామని హామీ ఇచ్చారు. బస్తీలో స్థానికంగా నివాసం ఉంటున్న 9 మంది నిరుపేదలకు దళిత బంధు ఇస్తానని హామీ ఇచ్చారు. అదే విధంగా ముక్క వెంకటయ్య కూతురు నవనిత అనే వికలాంగురాలైన యువతికి దళిత బంధు ఇస్తానని ఆ కుటుంబానికి భరోససా ఇచ్చారు. ఈ సందర్భంగా బస్తీలో నివాసం ఉంటున్న వారిని ప్రతి ఒక్కరిని పలకరిస్తూ వారి కుటుంబ ఆర్థిక స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మోండా డివిజన్ టిఆర్ఎస్ అధ్యక్షుడు ఆకుల హరిక్రిష్ణ, బోయిన్‌పల్లి మార్కెట్ మాజీ చైర్మన్ టీ.ఎన్.శ్రీనివాస్, టిఆర్ఎస్ నాయకులు నివేదిత, పిట్ల నాగేశ్, సదానంద్ గౌడ్, తేజ్‌పాల్, అజయ్, జయరాజ్, భవానీ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సాయన్నను బస్తీ నాయకుడు సురేశ్ పూలమాలలతో ఘనంగా సత్కరించారు.


సమస్యలు తెలుసుకుంటున్న సాయన్న తదితరులు

## పేదలకు వైద్య సేవలు అందించేందుకు డాక్టర్లు ముందుకు రావాలి

**కంటోన్మెంట్, నవంబర్ 16, ప్రభాతవార్త :** పేద ప్రజలకు వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వ డాక్టర్లు, స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలని కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్ తెలిపారు. బుధవారం బోయిన్‌పల్లి ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా కంటి పరీక్షలు చేయించుకున్న రోగులకు మందులు, కంటి అద్దాలను జంపన చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో గాంధీ ఆసుపత్రి డాక్టర్లు వై.కావ్య, సునీత, ఫాలీమా, నాయకులు షకీబ్, పెరుక మహేందర్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.


కంటి వెలుగు శిబిరాన్ని పరిశీలిస్తున్న జంపనప్రతాప్

## 19 నుంచి హైదరాబాద్ ఇలాటేలిక్ అండ్ హాబీస్ సొసైటీ డైమాండ్ జూబ్లీ వేడుకలు

**సైఫాబాద్, నవంబరు 16, ప్రభాతవార్త :** హైదరాబాద్ ఫిలాటెలిక్ అండ్ హాబీస్ సోసైటి డైమండ్ జూబ్లీ వేడుకలు ఈ నెల 19వ తేదీ నుంచి 21వ తేదీ వరకు రెడ్‌హిల్స్‌లోని ఫ్యాప్సి భవన్‌లో జరుగుతాయని సోసైటి తెలిపింది. ఈ మేరకు బుధవారం ఎస్‌ఎస్‌ఎస్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సోసైటి అధ్యక్షుడు ప్రకాశ్‌అగర్వాల్, ఉపాధ్యక్షుడు కిషన్‌అగర్వాల్, కార్యదర్శి సాగి శ్రీనివాస్‌రాజు, సంయుక్త కార్యదర్శి వికాస్‌లఖోటియా తదితరులు మాట్లాడుతూ ఈ వేడుకల్లో భాగంగా మూడు రోజులపాటు పాత, కొత్త స్టాంపులు, నాణేలు, పేపర్ కరెన్సీ (రూపాయల నోట్ల) ప్రదర్శన కొనసాగుతుందన్నారు. ప్రపంచంలోనే అత్యంత ప్రజాదరణ పొందిన తమ సంస్థ 1962లో ది ఇండో అమెరికన్ ఫిలాటెలిక్ సొసైటిగా ఏర్పడిందన్నారు. ఆ తరువాత 1974లో హైదరాబాద్ ఫిలాటెలిక్ అండ్ హాబీస్ సోసైటిగా మారిందని వివరించారు. కేంద్ర ప్రభుత్వం రూపొందించిన ప్రత్యేక స్మారక పతాకాన్ని బయటకు తీసుకువస్తున్నామని ఈ కార్యక్రమాలకు ముఖ్య అతిధులుగా కేంద్ర ప్రభుత్వ మింట్ ఛీప్ జనరల్ మేనేజర్ వివిఎస్ఆర్ నాయుడు, తెలంగాణ పోస్టల్ సర్కిల్ చీఫ్ పోస్టు మాస్టర్ జనరల్ కె.ప్రకాష్ హాజరై 21న అవార్డులు ప్రదానం చేస్తారన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న ప్రకాష్‌అగర్వాల్

## నిలోఫర్ వద్ద మెడికల్ ఎంప్లాయిస్ ఆందోళన
### జీతాలు చెల్లించాలని డిమాండ్

**హైదరాబాద్, నవంబర్ 16, ప్రభాతవార్త :** గతరెండు నెలలుగా జీతాలు రాకపోవడంలో నీలోఫర్ ముందు తెలంగాణ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో ఈఈజి రేడియోగ్రాఫర్స్, ల్యాబ్‌టెక్నిషియన్స్‌లు ధర్నా నిర్వహించారు. తమకు జీతాలు చెల్లించాలని గత నాలుగురోజులుగా వారు నిరసన తెలుపుతుండగా మంగళవారం అధికారులు స్పందించి ధర్నాలు నిలిపివేయాలని వేతనాలు రెండుమూడురోజుల్లో జమచేస్తామని చెపారు. దీంతో ధర్నాను తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు ఉద్యోగులు తెలిపారు. ఈకార్యక్రమంలో ఏఐటియుసి నాయకులు సత్యం, సుందర్, మాధవి, సంగీత, ఏలెరాజు, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.


ధర్నాలో పాల్గొన్న సుందర్, సత్యం, రాజు తదితరులు

## ఆరోగ్యకర జీవనానికి మిల్లెట్స్ ఉపయోగకరం

**హైదరాబాద్, నవంబర్ 16, ప్రభాతవార్త :** రోగనివారణకు ఆరోగ్యకరమైన జీవనానికి మిల్లెట్స్ ఎంతో ఉపయోగకరం అని మిల్లెట్‌హౌజ్ మేనేజింగ్ డైరెక్టర్ కార్తీక్ తెలిపారు. 30రకాల చిరుధాన్యాలను నానబెట్టి మొలకెత్తించి తయారు చేసిన మిల్లెట్స్‌మాల్టున ఆరోగ్యకరమైన జీవితానికి సంజీవని లాంటిదని వివరించారు. ఈమేరకు బుధవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో రెండు సంవత్సరాల క్రితం ప్రారంభించిన సందర్భంగా తమ సక్సెస్‌మీట్‌ను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటివరకు తెలుగు రాష్ట్రాల్లో 30లక్షలపైగా వినియోగించి ప్రయోజనాలు పొందడంపై సంతోషం వ్యక్తం చేశారు. తనతండ్రి డాక్టర్ మల్లునాగరాజు పరిశోధించి 2014 కర్ణాటక రాష్ట్రంలో మిల్లెట్ హౌజ్‌ను స్థాపించి ఎటువంటి క్రిమిసంహారక మందులు వాడకుండా పంటలు పండిస్తూ తయారు చేయడం జరిగిందన్నారు. దీనిగాను ఉత్తమరైతు అవార్డు సైతం పొందారని తెలిపారు. తాము చేస్తున్న సమాజసేవను గుర్తించి చిరుధాన్యాల పితామహుడు ఖాదరవల్లి అభినందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో లీగల్ అడ్వైజర్ రాఘవేంద్ర, శ్రీకాంత్, గుప్త తదితరులు పాల్గొన్నారు.

## చింతల్ డివిజన్ అభివృద్ధే ధ్యేయం
### - కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్


శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే కెపి వివేకానంద్

**కుత్బుల్లాపూర్, నవంబరు 16, ప్రభాతవార్త :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధి చింతల్ డివిజన్ ఆదర్శంగా నిలిచేవిధంగా అభివృద్ధి చేసి చూపిస్తామని కుత్బుల్లాపూర్ శాసనసభ్యులు కె.పి.వివేకానంద్ హామీఇచ్చారు. బుధవారం డివిజన్ పరిధిలో నాలుగుకోట్ల ఎనభైలక్షల వ్యయంతో నిర్వహించ తలపెట్టిన సిమెంట్‌రోడ్డు, భూగర్భ డ్రైనేజీ పనులకు ఆయన డివిజన్ నాయకులు మక్సూద్‌అలీ, తంగా లక్ష్మారెడ్డి, వివిధ బస్తీలు, కాలనీ సంక్షేమ సంఘాల ప్రతినిధుల ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల శ్రేయస్సే ధ్యేయంగా అనేక సంక్షేమ కార్యక్మాల నిర్వాహణను చిత్తశుద్ధితో ప్రభుత్వం నిర్వహిస్తుందన్నారు. అనంతరం రంగారెడ్డినగర్ కార్పొరేటర్ బి.విజయ్‌శేఖర్‌గౌడ్, మాజీ మున్సిల్ వైస్‌చైర్మెన్ తంగ లక్ష్మారెడ్డిలు మాట్లాడుతూ భగత్‌సింగ్‌నగర్‌లోని ప్రధానరహదారి కొత్తగా నిర్మించి ప్రజలు ఎప్పటినుండో ఆశిస్తున్న అభివృద్ధికి శాసన సభ్యులు కె.పి.వివేకానంద్ తోడ్పాటును అందించాలని విజ్ఞప్తిచేశారు. టిఆర్ఎస్ సీనియర్ నాయకులు మక్సూద్‌ఆలీ మాట్లాడుతూ రుడామిస్త్రినగర్ అభివృద్ధికి శ్రద్ధచూపాలని కోరారు. దుర్గయ్యనగర్‌లో రోడ్లపరిస్థితిపై ప్రత్యేకచర్యలు తీసుకుని అంతర్గత రోడ్ల అభివృద్ధికి కృషి చేయాలని దుర్గయ్యనగర్ సంక్షేమసంఘ అధ్యక్షులు శ్రీశైలంయాదవ్ చెప్పారు. రంగానగర్ సంక్షేమ సంఘ అధ్యక్షులు బండారి వరప్రసాద్ గుప్తా మాట్లాడుతూ యావత్ అంతర్గత రోడ్ల నిర్మాణానికి ఎంఎల్ఎ కె.పి. వివేకానంద్ చూపుతున్న చొరవను కొనియారు. చింతల్ డివిజన్ టిఆర్ఎస్ నాయకులు కన్నె కంటి మల్లేశ్, న్యాలాల్‌బహదూర్‌గనగర్ సంక్షేమ సంఘ అధ్యక్షులు కె.వెంకటేశ్‌గౌడ్, జగన్‌గౌడ్, చింతల్ సంక్షేమసంఘ ప్రతినిధులు మురళీ, బస వరాజ్, ప్రసాద్‌గుప్తా, ప్రభాకర్‌గుప్తా, భగత్‌సింగ్ నగర్ జి.శ్రీనివాస్‌రెడ్డి, భగత్‌సింగ్‌నగర్ సంక్షేమ సంఘ అధ్యక్షులు అల్లాబకాష్, వార్డు సభ్యులు మెహరున్నిస్సాబేగం, దేగల కృష్ణ మూర్తి, మురళి, మీర్జా రషీద్‌భేగ్, కోహెడ సురేశ్‌గౌడ్, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షులు దూదిమెట్ల సోమేశ్‌యాదవ్, ఎత్తరి మారయ్య, వేణుయాదవ్, చౌడ శ్రీనివాసరావు స్వామి, పెద్దబాల్ అంజన్‌గౌడ్, మీర్జా రషీద్‌భేగ్, గాజుల రామారం సర్కిల్ డిప్యూటీ ఇంజనీరు శిరీష, సంపత్, ఎలక్ట్రిసిటీ ఏఇ సత్యనారాయణలో అధికారులు పాల్గొన్నారు.

## ఫుట్‌పాత్‌లు ఆక్రమిస్తే సహించం
### - కార్పొరేటర్ మహాలక్ష్మీరామన్‌గౌడ్

**హైదరాబాద్, నవంబరు 16, ప్రభాతవార్త :** పాదచారులు నడిచేందుకు వీలుగా హిమాయత్‌నగర్ డివిజన్‌లో ఫుట్‌పాత్‌ల ఏర్పాటుపై డివిజన్ కార్పొరేటర్ గడ్డం మహాలక్ష్మీరామన్‌గౌడ్ బుధవారం పర్యవేక్షించడం జరిగింది. ఫుట్‌పాత్‌ల పనులు ఎక్కడ వరకు జరిగాయి, నాణ్యత తదితర విషయాలపై మున్సిపల్ అధికారి సుధాకర్‌తో ఆమె చర్చించడం జరిగింది. త్వరగా ఫుట్‌పాత్‌ల నిర్మాణాలను పూర్తి చేయాలని ఆమె అధికారులను కోరడం జరిగింది. పాదాచారులకు ఏలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని, ఎవరూ ఫుట్‌పాత్‌లను ఆక్రమించరాదని హెచ్చరించారు. ఆక్రమించిన వారిపై సంబంధిత అధికారులు తగు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు నర్సింగ్‌ముదిరాజ్, పి.ప్రసాద్, కవిత, మహేష్, జైస్వాల్, సుధాకర్, జాకీ, మల్లేష్, గోపి, శివ, శేఖర్, సుజాత, ప్రవీణ్, పూజ, తదితరులు పాల్గొన్నారు.


పర్యవేక్షిస్తున్న మహాలక్ష్మిరామన్‌గౌడ్

## 3వేల మంది ఏఎన్‌ఎంలతో మహాసభలు
### - హాజరుకానున్న మంత్రి హారీష్‌రావు

**చిక్కడపల్లి, నవంబరు 16, ప్రభాతవార్త :** హైదరాబాద్ నగరంలోని బాగ్‌లింగంపల్లి ఆర్టీసి కళ్యాణమండపంలో జరిగే 2వ ఏఎన్ఎంల మహాసభల గోడపత్రిక ఆవిష్కరణ కార్యక్రమం బుధవారం జరిగింది. 2వ ఏఎన్ఎంల రాష్ట్ర అసోసియేషన్(టిఆర్ఎస్‌కెవి అనుబంధం) ఆధ్వర్యంలో జరిగే ఈ సభలకు తెలంగాణ రాష్ట్ర వైద్యఆరోగ్య శాఖ డైరెక్టర్ డాక్టర్ జి.శ్రీనివాసరావు ముఖ్యఅతిథిగా హాజరై ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్‌కెవి రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు జి.రాంబాబుయాదవ్, అధ్యక్షుడు సిహెచ్.అనూరాధ, ప్రధాన కార్యదర్శి కె.తారాదేవి, కోశాధికారి రాధ తదితరులు పాల్గొన్నారు. 20న జరిగే మహాసభలను రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి టి.హారీష్‌రావు హాజరై ప్రారంభిస్తారని, కార్యక్రమంలో వైద్య ఆరోగ్య శాఖ కమిషనర్ శ్వేతా మహంతి, టిఆర్ఎస్‌కెవి రాష్ట్ర అధ్యక్షుడు జి.రాంబాబుయాదవ్, డైరెక్టర్ ఆఫ్ హెల్త్ జి.శ్రీనివాసరావు తదితరులు పాల్గొంటారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 3వేల మంది ఏఎన్ఎంలు హాజరై జయప్రదం చేయాలని, 3 సంవత్సరాలకోసారి ఈ మహాసభలను నిర్వహిస్తారు.



లోగో ఆవిష్కరిస్తున్న డాక్టర్ జి.శ్రీనివాసరావు

## లలిత సంగీత చక్రవర్తి మహాభాష్యం చిత్తరంజన్

**చిక్కడపల్లి, నవంబరు 16, ప్రభాతవార్త :** లలిత సంగీతంలో తనకంటూ ప్రత్యేక ముద్ర వేసిన మహాభాష్యం చిత్తరంజన్ లలిత సంగీత చక్రవర్తి అని ప్రముఖ దర్శక నిర్మాత నాగబాల సురేశ్‌కుమార్ అన్నారు. చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలో స్వరభారతి సంగీత సంస్థ అధినేత శ్రీనివాస్ నిర్వహణలో మహాభాష్యం చిత్తరంజన్‌కు బిరుదు ప్రదానోత్సవం జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన సురేశ్‌కుమార్ మాట్లాడుతూ ఆకాశవాణిలో తొలి నాళ్ళల్లో లలిత సంగీత దర్శకులలో ప్రముఖులు చిత్తరంజన్ అని, ఆయన లలిత గీతాలు నిత్యనూతనమని అన్నారు.

## నవ్వులు పూయించిన మెజిషియన్స్ ప్రదర్శన

**చిక్కడపల్లి, నవంబరు 16, ప్రభాతవార్త :** అశోక్‌నగర్ నగర కేంద్ర గ్రంథాలయంలో జరుగుతున్న 55వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను పురస్కరించుకుని బుధవారం కళాకృతి కల్చరల్ ఆధ్వర్యంలో ముగ్గురు మెజిషియన్స్, ఇద్దరు మిమిక్రి ఆర్టిస్టులు శ్రీరంగం ప్రవీణ్, రామారావు, భూపతి, హరీష్ కాపర్తి నరేశ్, వేణుగోపాల్ ఆధ్వర్యంలో మిమిక్రి కార్యక్రమం అందరిని నవ్వుల్లో తేలియాడించింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గ్రంథాలయ సంస్థ చైర్‌పర్సన్ ప్రసన్న రామ్మూర్తి, కార్యదర్శి పి.పద్మజ అద్భుతంగా మిమిక్రి నిర్వహించిన కళాకారులను సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకుని గ్రంథాలయంలో నూతనంగా ఏర్పాటు చేసిన గ్రంథాలయ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని హైకోర్టు న్యాయవాది, ప్రముఖ సంఘసేవకులు వనం దుష్యంతుల గ్రంథాలయ సభ్యత్వాన్ని తీసుకుని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయం గ్రేడ్-1 లైబ్రేరియన్ పద్మజ, చంద్రకళ, సుబ్బలక్ష్మి, మదన్మోహన్, ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు శాగంటి అయోధ్య, కార్యదర్శి బొల్లం మహేందర్, పేర్వనర్స్ ఉద్యోగుల సంఘం అధినేత కొక్కుల దేవేందర్, కృష్ణారెడ్డి, గ్రంథాలయం ఉద్యోగులు అవినాష్‌రావు, సుకేశ్, మస్తాన్ సాహెబ్, వెంకటేశ్వర్‌రెడ్డి, రామ్మోహన్, వెంకటేశ్‌యాదవ్, వరప్రసాద్, నరేందర్, రామారావు, సూర్యప్రకాశ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.


సత్కరిస్తున్న పసన్న రామ్మూర్తి

## మహిళలు ఆర్థికంగా నిలబడగలగాలి
### - జి.కావ్యారెడ్డి, కార్పొరేటర్ ఎం.సుప్రియానవీన్‌గౌడ్

**ధర్నాచౌక్, నవంబర్ 16, ప్రభాతవార్త :** మహిళలు ఆర్థికంగా ఎవరిపైపా ఆధారపడకుండా తమ కాళ్లపై తాము నిలబడేందుకు కృషి చేయాలని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి సతీమణి జి.కావ్యారెడ్డి, ముషీరాబాద్ కార్పొరేటర్ ఎం.సుప్రియానవీన్‌గౌడ్ సూచించారు. బుధవారం ముషీరాబాద్‌లోని వివేకానందనగర్ జీహెచ్ఎంసీ కమ్యూనిటీహాల్‌లో ఏబీవీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్కిల్ డెవలప్‌మెంట్ కేంద్రాన్ని వారు ముఖ్యఅతిధులుగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలను చైతన్యం చేసేందుకు ఇటువంటి కేంద్రాలు ఎంతో ఉపయోగపడతాయని, అవకాశం ఉన్న ప్రతి ఒక్కరూ ఈ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ముషీరాబాద్ డివిజన్ బీజేపీ అధ్యక్షులు బద్రినారాయణ, ప్రధాన కార్యదర్శి కంచిముదిరాజ్, అసెంబ్లీ కోకన్వీనర్ నవీన్‌గౌడ్, బీజేపీ ఓబీసీ మోర్చా కార్యవర్గ సభ్యులు సాల్వేరు సత్యనారాయణ, నందు, బీజేవైఎం నాయకులు అనిల్‌కుమార్, ఎస్టీ మోర్చా కార్యదర్శి బాలకృష్ణ, ఇతర నాయకులు గంగపుత్ర రమేష్, వివేక్, వెంకటేషన, మెట్టు వాసు, మాధవి, కల్పన, రేవతి, పద్మ ఫౌండేషన్ నాయకులు శివానంద పాల్గొన్నారు.


ప్రారంభిస్తున్న కావ్యారెడ్డి, ఎం.సుప్రియానవీన్‌గౌడ్


కార్యక్రమంలో పాల్గొన్న సద్గురు దేవ్ శ్రీ రితేశ్వర మహారాజ్ తదితరులు

## మన దేశ సంస్కృతీ, సంప్రదాయలు చాలా గొప్పవి

**చార్మినార్, నవంబరు 16, ప్రభాతవార్త :** భారత దేశ సంస్కృతి సంప్రదాయాలు చాలా గొప్పవని బృందావన్ శ్రీ ఆనందం ధామ్ పీఠాధిపతి సద్గురు దేవ్ శ్రీ రితేశ్వర మహారాజ్ అన్నారు. నగరంలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న శ్రీ రితేశ్వర మహారాజ్‌ను పాతబస్తీ కోకరివాడికి చెందిన కుంభమేళ అగ్రవాల్ బంధు అధ్యక్షులు ఫంకజ్ కుమార్ ఆధ్వర్యంలో పలువురు కలిసి సన్మానించారు. అరుణ్ డకోతియా, ఫంకజ్ కుమార్ అగర్వాల్‌లు పాల్గొన్నారు.

## డిఎల్ పాండుకు సన్మానం


డిఎల్ పాండును సన్మానిస్తున్న టి.సి.సి.ప్రతినిధులు

**అఫ్జల్‌గంజ్, నవంబర్ 16, ప్రభాతవార్త :** జాతీయ మానవహక్కులసభ్యులు, హైకోర్టు న్యాయవాది డి.ఎల్.పాండు తెలంగాణ ప్రభుత్వప్లీడర్‌గా నియమితులయ్యారు. ఈ సందర్భంగా డి.ఎల్.పాండును తెలంగాణ సిటిజన్ కౌన్సిల్ గ్రేటర్‌హైదరాబాద్ అధ్యక్షులు ఎస్.ఆర్.లక్ష్మన్‌రావు గుప్త, జాతీయ మానవహక్కుల తెలంగాణ రాష్ట్ర అధ్యక్షురాలు పద్మావతి, ఆర్గనైజింగ్ కార్యదర్శి రంజని, సూర్యశుక్లా, ఖాజల్‌లు మర్యాద పూర్వకంగా కలిసి శాలువ కప్పిసన్మానించారు. ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

**చార్మినార్, నవంబరు 16, ప్రభాతవార్త :** విద్యుత్ మరమ్మతులు కారణంగా ఈ నెల 17వ తేదీ బుధవారం ఉదయం 10 నుంచి 12 గంటలు వరకు అన్సారీరోడ్డు, దానిమ్మ గుడిసెలు, ఓవైసీ హిల్స్ ప్రాంతాలలో, 12 నుంచి 2 గంటలు వరకు ఫాతిమా నగర్, వికలాంగుల కాలనీలలో విద్యుత్ సరఫరాను నిలిపి వేయనున్నట్లు ఎడిఇ మధుసూధన్‌రెడ్డి తెలిపారు.


మధుకర్ నాయక్‌ను సన్మానిస్తున్న సంకి రవిందర్, ఏబేలు తదితరులు

## కంటోన్మెంట్ బోర్డును జిహెచ్‌ఎంసిలో విలీనం చేయాలి

**కంటోన్మెంట్, నవంబర్ 16, ప్రభాతవార్త :** కేంద్ర ప్రభుత్వ అధీనంలో ఉన్న కంటోన్మెంట్ బోర్డు ప్రాంతాన్ని జిహెచ్ఎంసిలో విలీనం చేయాలని కంటోన్మెంట్ వికాస్ మంచ్ అధ్యక్షులు గడ్డం ఏబేలు, ప్రధాన కార్యదర్శి సంకి రవిందర్ బాబులు, బోర్డు సిఈఓ మధుకర్ నాయక్‌కు విజ్ఞప్తి చేశారు. బోర్డు నూతన సిఈఓగా మధుకర్ నాయక్ బాధ్యతలు చేపట్టిన సందర్భంగా బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రతినిధులు ప్రభుగుప్త, ఫాసీ, అరుణ్ యాదవ్, అంబాల శ్రీనివాస్, దామోదర్, యాదగిరి, రాజేందర్, గిరి తదితరులు పాల్గొన్నారు.

## బిజెపిని బలోపేతం చేసేందుకు కృషి

**గన్‌ఫౌండ్రి, నవంబర్ 16, ప్రభాతవార్త :** బిజెపి పార్టీని మరింత బలోపేతంగా చేస్తామని తెలంగాణ బిజెపిదళిత మోర్చ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఓంప్రకాష్‌బిస్వా తెలిపారు. గన్‌ఫౌండ్రి డివిజన్ పరిధిలోని బొగ్గులకుంటలో జరిగిన శక్తి కేంద్ర సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ ప్రధాన మంత్రి నరేంద్రమోడి సారథ్యంలో చేపడుతున్న ప్రజా సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ సమావేశంలో డివిజన్ కార్పొరేటర్ డాక్టర్ సురేఖ ఓంప్రకాష్‌బిస్వా, రాకేష్ పాల్గొన్నారు.

## చెత్త డబ్బాల పంపిణీ

**బేగంబజార్, నవంబర్ 16, ప్రభాతవార్త :** ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, చెత్తాచెదారాన్ని ఎక్కడపడితే అక్కడ పడవేయవద్దని, జాంబాగ్ డివిజన్ బిజెపి. కార్పొరేటర్ రాకేష్‌జైస్వాల్ కోరారు. బుధవారం డివిజన్ పరిధిలో జిహెచ్ఎంసి సర్కిల్ 14 మెడికల్ అధికారి డాక్టర్ శ్రీకాంత్‌రెడ్డితో కలిసి జిహెచ్ఎంసి సిబ్బందికి చెత్తాడబ్బాలను పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు తమ నివాసాలల్లోని చెత్తాచెదారాన్ని కింద వేయకుండా జిహెచ్ఎంసి సిబ్బందికి అందచేయాలన్నారు. వ్యాపారులు కూడా తమ షాపులల్లో చెత్తాను డబ్బాలలో వేయాలన్నారు. లేనిపక్షంలో జరిమానాలు విధించడం జరుగుతుందన్నారు. బిజెపి నాయకులు రామ కృష్ణకట్టప్ప, జిహెచ్ఎంసి ఎస్.ఎస్ అశోక్ తదితరులు పాల్గొన్నారు.


పంపిణీ చేస్తున్న కార్పొరేటర్ రాకేష్‌జైస్వాల్

## గంజాయి క్రయ విక్రయాలు చేస్తున్న మహిళపై పీడీ యాక్ట్ నమోదు

**హైదరాబాద్, నవంబరు 16, ప్రభాతవార్త :** మేడ్చల్ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఓ మహిళపై పీడీ యాక్ట్ కింద కేసులు నమోదు చేసినట్లు జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి విజయభాస్కర్ వివరించారు. ఎక్సైజ్ శాఖ కమిషనర్ ఆదేశాల మేరకు ఏఈఎస్ మాధవయ్య, ఇన్‌స్పెక్టర్ డి.వేణుకుమార్, ఎస్ఐలు జె. రఘు, పి.శ్యామ్‌సుందర్, కె.రష్మిత సిబ్బందితో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. ఫతేనగర్ పరిధిలోని పార్థీవాడ ప్రాంతానికి చెందిన కాలీవాలా మంజు గతంలో బాలానగర్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో అక్రమంగా గంజాయి విక్రయాలు నిర్వహించిన కేసులో 7 కేసులు, 5సార్లు తహశీల్దార్ ముందు బైండోవర్ చేయడం, వీటి ఉల్లంఘనలకు పాల్పడినందుకు రూ.7 లక్షల జరిమానా కూడా చెల్లించిన సంఘటనలు కూడా ఉన్నాయి. ఈ మహిళతో పాటు ఆమె ఇద్దరు కుమారులు, కోడలన, కుమార్తె, అల్లుడు కూడా అక్రమంగా గంజాయి విక్రేతలుగా ఉండి 8సార్లు తహశీల్దార్ ముందు బైండోవర్ అయి ఉండి, ఉల్లంఘించినందుకు రూ.8లక్షల వరకు జరిమానా చెల్లించడం జరిగిందని ఎక్సైజ్ పోలీసులు తెలిపారు. కాలీవాలా మంజుతపాటు ఆమె సోదరి, సోదరులపై కూడా ఇదే గంజాయి వృత్తిలో కొనసాగుతూ, నేరాలకు పాల్పడుతున్నారని, ఆ మహిళపై ఎన్నికేసులు నమోదు చేసినా, కౌన్సిలింగ్ నిర్వహించినా ఆమె ప్రవర్తనలో మార్పు రాకపోగా అదే వృత్తిలోకొనసాగుతూ జూలై 30న 13.395 కేజీల ఎండు గంజాయి విక్రయిస్తూ పట్టుబడడంతో ఆమె ప్రస్తుతం రిమాండ్‌లో ఉన్నట్లు పోలీసులు తెలిపారు. ప్రస్తుతం ఈ కేసు విషయంలో తాము పంపిన ప్రతిపాదనలను మేడ్చల్ జిల్లా కలెక్టర్ పీడీ యాక్ట్ నమోదు చేయాలని ఆదేశించడం జరిగిందని, ఈ ఉత్తర్వులను ప్రస్తుతం రిమాండ్‌లో ఉన్న ఆ మహిళకు అందించడం జరిగిందని వెల్లడించారు. ఈ విధంగా చట్టవిరుద్ధంగా గంజాయి క్రయ విక్రయాలు జరిపే వ్యక్తులపై కఠినమైన చర్యలు తీసుకుంటామని, పీడీ యాక్ట్ కింద కేసులు నమోదు చేస్తామని డిపిఇఓ హెచ్చరించారు.



## ఎస్ఎం ముజీబ్‌హుస్సేనీకి సన్మానం

**గోషామహల్, నవంబర్ 16, ప్రభాతవార్త :** ఐదవసారి తెలంగాణ నాన్‌గజిటెడ్ హైదరాబాద్ జిల్లా ఉద్యోగుల సంఘంఅధ్యక్షులుగా డాక్టర్ ఎస్.ఎం.ముజీబ్‌హుస్సేనీ తెలంగాణ వక్ఫ్‌బోర్డు చైర్మన్ మొహమ్మద్ మసీఉహుల్లాఖాన్ శాలువకప్పి సన్మానించారు. కార్యదర్శిగా విక్రమ్‌కుమార్‌ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో కార్యవర్గసభ్యులు ఉమర్‌ఖాన్, కె.శ్రీనివాస్, ఎస్.మురళీరాజ్, ఖలీద్‌అహ్మద్, వైదిక్‌శాస్త్రి బి.శంకర్, శ్రీధర్‌నాయుడు, వక్ఫ్‌బోర్డు యూనిట్‌సభ్యులు సయ్యద్ ఇబ్రహీం, యూనిట్‌సభ్యులు తదితరులు పాల్గొన్నారు.


సన్మానిస్తున్న దృశ్యం

## ముదిరాజ్‌లను బిసి ఏలో చేర్చొద్దు

**హైరాబాద్ :** ముదిరాజ్‌లను బిసిఏలో చేర్చవద్దని తెలంగాణ బిసి ఫెడరేషన్ కులాల సమితి డిమాండ్ చేసింది. బుధవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు బెల్లారపు దుర్గారావు మాట్లాడుతూ బిసిఏలు సంచార, అర్ధసంచార జాతులుగా, విద్య, ఆర్థిక, సామజిక, రాజకీయ రంగాల్లో అత్యంత వెనకబడి ఉన్న వారితోపాటు ఆర్థికంగా ఎదిగి, అన్నిరకాల పదవుల్లో కొనసాగుతున్న ముదిరాజ్‌లను చేర్చడం వల్ల మిగతా కులాలకు అన్యాయం చేయడమేనన్నారు. తెలంగాణ బిసి ఫెడరేషన్‌కులాల సమితిలో సబ్‌కమిటీగా బిసిఏ రక్షణ కమిటీని ఏర్పాటు చేసి చైర్మన్‌గా మంగిలిపల్లి శంకర్ గంగపుత్ర, వైస్ చైర్మన్‌లుగా చేర్యాల రాకేశ్ నాయిని నియమించారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కీర్తి యుగేందర్, మీడియా కన్వీనర్ భాస్కరుడు, శ్రీధర్ మురహరి, పూసత్యనారాయణ, గంగపుత్ర, కైరారం కొండ నర్సింగరావు పాల్గొన్నారు.



## 'న్యూ హోప్ ఫౌండేషన్' లోగో ఆవిష్కరణ

**హైదరాబాద్, నవంబర్ 16, ప్రభాతవార్త :** గత ఏడేళ్లుగా ఏపీలో సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ తెలంగాణలోనూ తమ కార్యక్రమాలను చేపట్టాలని నిర్ణయించినట్లు న్యూ హోప్ ఫౌండేషన్ ఫౌండర్ మచ్చ నాగలక్ష్మీ తెలిపారు. ఈమేరకు బుధవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఫౌండేషన్ లోగో ఆవిష్కరించారు. దీనికి ముఖ్యఅతిథిగా గోల్డ్‌మెన్ శ్రావణ్, యాక్టర్ కుమనన్, వైబవ్, వైజాగ్ మాజీ గ్రంథాలయం చైర్మన్ తోట నగేష్, యాక్టివిస్ట్ సంపత్, పావనిలు హాజరయ్యారు. ఈసందర్భంగా ఫౌండర్ మల్లీశ్వరీ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లోని వైజాగ్‌లో ఈఫౌండేషన్ ఏర్పాటు చేయడం జరిగిందని అక్కడ 30స్కూళ్లను దత్తకు తీసుకుని అమ్మాయిలకు గుడ్‌టచ్..బాడ్‌టచ్‌పై అవగాహన కల్పించామన్నారు. ముఖ్యంగా తమ కార్యక్రమాలు నాలుగు అంశాలతో జరుగుతున్నాయని 1.పాఠశాల విద్యార్థులకు గుడ్‌టచ్ బాడ్‌టచ్‌పై అవగాహన, 2.ఓల్డేజ్ హోమ్‌ల ద్వారా వృద్ధులకు సేవ చేయడం, 3.ట్రైబల్ ఏరియాలోని అన్నిమతాలకు సంబంధించిన వారికి ఉచిత విద్య, ఇతర సౌకర్యాలను సమకూర్చడం, 4.హైదరాబాద్‌లో అమ్మాక్యాంటీన్ ఓపెన్ చేసి నిరుపేదల కడుపు నింపడం కొరకు తాము పనిచేస్తున్నామన్నారు. క్యాంటీన్‌ను త్వరలో ప్రారంభిస్తామన్నారు. యాక్టర్ వైభవ్, కుమనన్ మాట్లాడుతూ ఏళ్లుగా ఫౌండేషన్ ద్వారా సేవలు అందించడం అభినందనీయమని తమ కళాకారుల తరపున ఫౌండేషన్‌కు సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ఈ సందర్భంగా గోల్డ్‌మెన్ శ్రావణ్ నాగలక్ష్మిని అభినందించారు.


ఆవిష్కరిస్తున్న గోల్డ్‌మెన్ శ్రావణ్, నాగలక్ష్మి

## సమస్యలు పరిష్కారానికి కృషి

**యూసుఫ్‌గూడ, నవంబర్ 16, ప్రభాతవార్త :** నియోజకవర్గంలోని కాలనీలలో ఎలాంటి సమస్యలు ఉన్న పరిష్కరించేందుకు కృషిచేస్తున్నామని హైదరాబాద్ జిల్లా టిఆర్ఎస్ అధ్యక్షులు జూబ్లీహిల్స్ నియోజకవర్గం శాసన సభ్యులు మాగంటిగోపినాథ్ అన్నారు. బుధవారం వెంగళరావునగర్ వన్ బి బ్లాక్‌లో రూ.13లక్షల వ్యయంతో వాటర్ పైపులైన్ పనులకు కార్పొరేటర్ దేదీప్యవిజయ్ కుమార్‌తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఎప్పటికప్పుడు పనులు చేపట్టడం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో డివిజన్ టిఆర్ఎస్ అధ్యక్షులు కోనేరు అజయ్, వాటర్ వర్క్స్ జియమ్ హరిశంకర్, మానేజర్ రమేష్, 1బి బ్లాక్ అలాటి అసోసియేషన్ అధ్యక్షులు ఇ నర్సింగరావు, బి సింగ్, నర్సింహ, సుదర్శన్, విజయ్‌ముదిరాజ్, తదితరులు పాల్గొన్నారు.


పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే

## అయ్యప్ప స్వాములకు అన్నదానం

**యూసుఫ్‌గూడ, నవంబర్ 16, ప్రభాతవార్త :** జిటియస్ కాలనీలోని శ్రీవీరాంజనేయ భవాని శంకర అయ్యప్ప స్వామి సాయిబాబా దేవాలయంలో అయ్యప్ప స్వాములకు గురువారం నుంచి జనవరి 5వతేది వరకు అన్నదానం (భిక్ష) ఏర్పాటు చేస్తున్నారు. ఇందుకు గాను బుధవారం అయ్యప్ప స్వాములకు అన్నదాన కార్యక్రమాన్ని స్థానిక కార్పొరేటర్ దేదీప్య విజయ్‌కుమార్ ఆలయ దేవదాయ ధర్మదాయ శాఖ చైర్మన్ చిన్నరమేష్‌తో కలిసి అయ్యప్ప స్వాములకు అన్నదానం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సురేస్ ముదిరాజ్, పవన్ ముదిరాజ్, నిజమబాద్ శ్రీను, పాల్గొన్నారు.



**బోరబండ సైట్ 2 :** బోరబండ సైట్ 2లోని శ్రీహరిహార పుత్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో అన్నదానవ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి సభ్యులు బాలకృష్ణ, కేశవరావు, విజయ్, సత్యనారాయణ, సోమేష్, తివారి, నాగరాజు, రాజ్‌గౌడ్, శ్రీను, పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయిలో చిత్రలేఖనం పోటీల్లో ప్రథమ బహుమతి


బహుమతితో రమాచిన్మయి

మూసాపేట, నవంబర్ 16, ప్రభాతవార్త : చిత్రలేఖనం పోటీల్లో కూకట్‌పల్లిలోని బాలాజీనగర్‌కు చెందిన రమాచిన్మయి (12) సత్తాచాటి తెలంగాణ రాష్ట్ర స్థాయిలో ప్రథమ బహుమతి సాధించింది. నేషనల్ థర్మల్ పవర్ కార్పోరేషన్ (ఎన్.టి.పి.సి) సంస్థ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ఉన్నత పాఠశాలల స్థాయిలో నిర్వహించిన పెయింటింగ్ పోటీల్లో చిన్నారి రమాచిన్మయి ప్రతిభ కనబరిచి పథకం సాధించడంతో పాటు 50వేల రూపాయల ప్రైజ్‌మనీ గెలుచు కుందని డి.ఏ.వి.స్కూల్ యాజమాన్యం వారు బుధవారం తెలిపారు. ప్లాస్టిక్‌ను నిషేధించి ప్రతి ఒక్కరూ ప్రకృతిని బాధ్యతగా కాపాడితే ప్రకృతి మానవాళిని కాపాడుతుందనే అర్థం వచ్చేలా రమాచిన్మయి వేసిన చిత్రాన్ని న్యాయనిర్ణేతలు ప్రథమ బహుమతిగా నిర్ణయించినట్లు విద్యార్థిని తల్లిదండ్రులు తెలిపారు. రమాచిన్మయి వివేకానందనగర్ లోని డి.ఏ.వి.పబ్లిక్ స్కూల్లో 7వ తరగతి చదువుతుండగా, తండ్రి అరబిందోలో శాస్త్రవేత్తగా, తల్లి బాలాజీనగర్‌లో సాఫ్ట్ అకాడమీ ఆఫ్ ఫిల్మ్ అండ్ మీడియా ఆర్ట్స్ సంస్థ నిర్వహిస్తున్నది. రమాచిన్మయి భవిష్యత్తులో జాతీయ స్థాయిలో మరిన్ని పథకాలు సాధించి చదువుతున్న స్కూల్‌కు, తల్లిదండ్రులకు కీర్తిప్రతిష్ఠలు తీసుకురావాలని ఈ సందర్భంగా పలువురు ఆకాంక్షించారు.

## సాహితీ ఇన్‌ఫ్రాటెక్ వెంచర్స్‌పై బాధితుల ఫిర్యాదు

పేట్‌బషీరాబాద్, నవంబర్ 16 ప్రభాతవార్త: గేటెడ్ కమ్యూనిటీ అపార్ట్‌మెంట్లు కట్టిస్తామని మోసం చేసిన సాహితి ఇన్‌ఫ్రాటెక్‌పై బుధవారం పేట్‌బషీరాబాద్ పోలీస్ స్టేషన్‌లో చెరుకుపల్లి రఘుపతిరెడ్డి ఫిర్యాదు చేశాడు. వివరాల్లోకి వెళితే.. మేడ్చల్ జిల్లా కొంపల్లి సమీపంలోని గుండ్లపోచంపల్లి మున్సిపల్ పరిధిలోని సాహితీ ఇన్‌ఫ్రాటెక్ వెంచర్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ వారు నిర్మించబోయే గేటెడ్ కమ్యూనిటీ అపార్ట్‌మెంట్లను కొంత మంది లక్షల్లో డబ్బులు చెల్లించి ముందస్తుగా ఫ్లాట్లను బుకింగ్ చేసుకున్నారు. అయితే తాము డబ్బు చెల్లించినప్పటికీ అనుకున్న విధంగా ఫ్లాట్ల నిర్మాణాలు జరగడంలేదని బాధితులు గతంలో కంపెనీ యాజమాన్యాన్ని నిలదీశారు. ఏప్రిల్ 2020 నుంచి ఈ విషయమై బాధితులు సంస్థ యాజమాన్యంతో మాట్లాడుతున్నప్పటికీ పట్టించుకోకపోగా, నిర్మాణంలో ఒక్క అడుగు కూడా ముందుకు సాగలేదన్నారు. తాము కష్టపడి పొదుపు చేసిన డబ్బులను సాహితీ ఇన్‌ఫ్రాటెక్ వెంచర్స్ సంస్థ మోసం చేసిందని 8మంది భాదితులు పేట్‌బషీరాబాద్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

## వాల్మీకి బోయలను ఎస్టీ జాబితాలో చేర్చాలి

### తెలంగాణ రాష్ట్ర వాల్మీకి బోయల ఐక్య కార్యాచరణ కమిటీ


నిరాహార దీక్షలో పాల్గొన్న వాల్మీకి బోయల ఐక్యకార్యాచరణ కమిటీ ప్రతి నిధులు

ధర్నాచౌక్, నవంబర్ 16, ప్రభాతవార్త: వాల్మీకి బోయలను ఎస్టీ జాబితాలో చేర్చాలని తెలంగాణ రాష్ట్ర వాల్మీకి బోయల ఐక్య కార్యాచరణ కమిటీ నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం ఇందిరాపార్కు, ధర్నా చౌక్‌లో తెలంగాణ వాల్మీకి బోయల ఐక్యకార్యాచరణ కమిటీ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా దీక్షలో పాల్గొన్న ప్రతి నిధులు రేపల్లె కృష్ణ, సిద్దిపేట రాములు, బోయ రమేష్, బాల మణెమ్మ వి.వి.రమణ, తిరుమలేష్, కొడన్న నాగరాజు, జక్కుల శ్రీనివాస్, వెంకటేష్, గిరిబాబు, సాలేశ్వరం, హనుమంతు మాట్లాడుతూ 1956కు ముందు వాల్మీకి బోయలు ఎస్టీ జాబితాలో ఉన్నారని గుర్తు చేశారు. రాజకీయ నాయకులు వారి స్వార్థం కోసం వాల్మీకి బోయలను బీసీలుగా మార్చారని, దీనివల్ల వాల్మీకి బోయలు విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాలలో తీవ్రంగా నష్టపోతున్నారని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వంకు చిత్తశుద్ధి ఉంటే వాల్మీకి బోయలను ఎస్టీ జాబితాలో చేర్చేందుకు అసెంబ్లీ సమావేశాలలో ఏకగ్రీవంగా తీర్మానం చేసి, కేంద్రానికి సిఫార్సు చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికీ ప్రభుత్వం స్పందించకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ దీక్షా కార్యక్రమంలో వివిధ జిల్లాల నుండి వచ్చిన వాల్మీకి బోయలు పాల్గొన్నారు.

## బిజెపి కూకట్‌పల్లి అసెంబ్లీ కన్వీనర్‌గా శ్రీకర్‌రావు


శ్రీకర్‌రావును సన్మానిస్తున్న కాంతారావు

కెపిహెచ్‌బి కాలనీ, నవంబర్ 16, ప్రభాతవార్త : కూకట్‌పల్లి నియోజకవర్గం అసెంబ్లీ కన్వీనర్‌గా మూసాపేట ప్రాంతానికి చెందిన జి.శ్రీకర్‌రావు బిజెపి అసెంబ్లీ కన్వీనర్‌గా నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆయనను కూకట్‌పల్లి బిజెపి అసెంబ్లీ ఇన్‌చార్జీ మాధవరం కాంతారావు ఘనంగా సన్మానించారు. అనంతరం కాంతారావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బిజెపి అధికారంలోకి తీసుకురావడమే లక్ష్యంగా టి.బిజెపి నేతలు అడుగులు వేస్తున్నారని, దీనికి తోడు కాడర్లో జోష్ నింపేందుకు వరుసగా ఢిల్లీ పెద్దలు సైతం తెలంగాణ రాష్ట్రానికి వస్తున్నారని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో ముందస్తు ఎన్నికలు ఎప్పుడు వచ్చినా గెలుపు తమ పార్టీదేనన్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో కన్వీనర్లను నియమించడం పట్ల అభినందనలు తెలియజేశారు. కష్టపడి పనిచేసేవారికి తగిన ప్రాధాన్యత లభిస్తుందని క్రింది స్థాయి నుండి పార్టీని బలోపేతం చేసేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేస్తే పదవులు వాటంతటవే వెతుక్కుంటూ వస్తాయని అన్నారు. రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ కుమార్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రంలో కమలం జెండా ఎగురవేయడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వేణు, రవికు మార్ గౌడ్, శ్రావణ్, హరిబాబు, శ్రీధర్, సత్యమూర్తి, రమేష్, నరేంద్ర, విద్యాసాగర్ బిజెపి నేతలు పాల్గొన్నారు.

## ఎన్నో యేండ్ల ట్రాఫిక్ సమస్యకు శాశ్వత పరిష్కారం


మంత్రి కెటిఆర్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న ఎమ్మెల్యేలు

కెపిహెచ్‌బి కాలనీ, నవంబర్ 16, ప్రభాతవార్త : మియాపూర్ ఎక్స్‌రోడ్ నుండి బైరంపేట మీదుగా గండిమైసమ్మ వరకు హెచ్ఎండిఏ ఆధ్వర్యంలో రోడ్డు విస్తరణ అభివృద్ధి పనులకు ప్రత్యేక జీవో నెంబర్ 195 ద్వారా 135కోట్లు మంజూరు చేసినందుకు మంత్రి తెరాసపార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్‌ను బుధవారం ప్రగతిభవన్‌లో ప్రభుత్వవిప్ అరికెపూడి గాంధీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యేలు మాధవరం కృష్ణారావు, కెపి వివేకానందలతో మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ ఈ రోడ్డు విస్తరణ వలన ప్రజలకు ఎన్నో ఏండ్ల ట్రాఫిక్ సమస్యకు శాశ్వత పరిష్కారం లభించనుందని, ట్రాఫిక్ రహిత సుఖవంతమైన ప్రయాణానికి బాటలు వేస్తున్నామని, వాహనదారులకు సమయం, ఇంధనంఆదా అవుతుందని తెలిపారు. అదేవిధంగా శేరిలింగంపల్లి నియోజవకర్గం అభివృద్ధిలో భాగంగా అండర్‌గ్రౌండ్ డ్రైనేజి, తాగునీరు సమస్యల పరిష్కారానికి, నూతన రోడ్లకు నిధులు మంజూరి చేయాలని మంత్రి కెటిఆర్ దృష్టికి తీసుకురాగా దీనికి సానుకూలంగా స్పందించిన కెటిఆర్ మాట్లాడుతూ వచ్చే బుధవారం సంబంధిత విభాగాల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించి సమస్యలను పరిష్కరిస్తామని, అభివృద్ధి పనులకు నిధులు మంజూరి చేస్తామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వవిప్ అరికెపూడి గాంధీ మంత్రి కెటిఆర్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## సిఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ


,ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను లబ్దిదారులకు అందిస్తున్న బీజేపీ నాయకురాలు రాజ్యలక్ష్మి ఆనంద్

బేగంపేట నవంబరు 16,ప్రభాతవార్త : ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా పేదలకు ఆర్థిక సహాయం చెక్కులను బేగంపేట డివిజన్ నుంచి బీజేపీ తరుపున పోటీ చేసిన రాజ్యలక్ష్మి ఆనంద్ లబ్దిదారులకు అందజేసారు. ఈ సందర్భంగా బేగంపేట కు చెందిన ఈరోజు వెంకటయ్యకు రూ 25000లు, ఫాతిమా జహీరాకు రూ 47,500లు, కె.స్వరూపకు రూ 75000లు, ఎం.శ్రీనివాసరెడ్డికి రూ 34,000లు, మెడికల్ రీఎంబర్స్‌మెంట్ కింద చెక్కులు, ఎల్ఓ సీలు మంజూరు చేయించి అందించారు. ఈ సందర్భంగా రాజ్యలక్ష్మి ఆనంద్ మాట్లాడుతూ పేదరికంలో ఉన్న వారు అనారోగ్యంతో బాధపడుతున్నట్లైతే వారు ముఖ్య మంత్రి సహాయ నిధి ద్వారా ఆర్థిక సహాయం పొందవచ్చన్నారు. ఈ అవకాశాన్ని అర్హులైన ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని ఆమె పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో భాజపా సీనియర్ నాయకులు నెమలి ఆనంద్ (నందూ),బేగంపేట డివిజన్ ప్రధాన కార్యదర్శి మైసూర్ మధుసూధన్,బేగంపేట డివిజన్ భాజపా బీసీ మోర్చా అధ్యక్షులు తారకంపేట శ్రావణ్,మహిళా మోర్చా ప్రశిడెంట్ సునీతలు పాల్గొన్నారు.

### తెలుగు రాష్ట్రాల్లో టిడిపితోనే రాజకీయ

## చైతన్యం వచ్చింది : ముప్పిడి గోపాల్


అన్నా నగర్‌లో ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ముప్పిడి గోపాల్

కంటోన్మెంట్, నవంబర్ 16 ప్రభాతవార్త: తెలుగు రాష్ట్రాల్లో దివంగత ఎన్టీ రామారావు స్థాపించిన తెలుగుదేశం పార్టీతోనే రాజకీయ చైతన్యం వచ్చిందని కంటోన్మెంట్ నియోజకవర్గానికి చెందిన టిడిపి నేత ముప్పిడి గోపాల్ తెలిపారు. ఎన్టీఆర్ శత జయంతిని పురస్కరించుకొని బుధవారం 2వ వార్డు అన్నా నగర్‌లోని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళుల ర్పించారు. ఈ సందర్భంగా ముప్పిడి మాట్లాడుతూ టిడిపి ప్రభుత్వంలోనే అనేక అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయ న్నారు. హైదరాబాద్ మహానగరం ఎన్టీఆర్ హయాంలోనే అభివృద్ధి చెందిందన్నారు. టిడిపి నాయకులు పోచయ్య, బాబు, మల్లేశ్, రాజు, వెంకట్‌రావ్, రవికుమార్, వేణు,సాయి, శ్యామ్ యాదవ్, ప్రతాప్, పాండుయాదవ్ పాల్గొన్నారు.

## బిజెపి కుత్బుల్లాపూర్ అసెంబ్లీ కన్వీనర్‌గా బుచ్చిరెడ్డి

జీడిమెట్ల, నవంబర్ 16 ప్రభాతవార్త: కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బిజెపి అసెంబ్లీ కన్వీనర్‌గా గాజులరామారంకు చెందిన బుచ్చిరెడ్డి, డిపోచంపల్లి కౌన్సిలర్ రాముగౌడ్‌ను జాయింట్ కన్వీనర్‌గా బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ నియమించారని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి పత్రికా ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా బుచ్చిరెడ్డి, రాముగౌడ్‌లు మాట్లాడుతూ నియోజకవర్గంలో బిజెపి పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు. అంతేకాకుండా కుత్బుల్లాపూర్‌లో కాషాయ జెండా ఎగురవేయడానికి పార్టీ నాయకుల ఆదేశాలను పాటిస్తామన్నారు. తమ నియామకానికి కృషి చేసిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్, నియమించిన రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌కి కృతజ్ఞతలు తెలిపారు.

## సూపర్‌స్టార్ కృష్ణకు ఘన నివాళులు

కెపిహెచ్‌బి కాలనీ, నవంబర్ 16, ప్రభాతవార్త : తెలుగు చలన చిత్ర పరిశ్రమలో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న సూపర్‌స్టార్ కృష్ణ మరణం తీరనిలోటని కెపిహెచ్‌బి కాలనీకి చెందిన పలువురు నేతలు పేర్కొన్నారు. కెపిహెచ్‌బి కాలనీలోని వరసిద్ధి వినాయక స్వామి ఆలయం కమిటీ ఆధ్వర్యంలో బుధవారం సూపర్‌స్టార్ కృష్ణకు సంతాప సభను ఏర్పాటు చేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు జనగాం సురేష్‌రెడ్డి పోలీసు నరసింహారెడ్డి తదితరులు కృష్ణ చిత్రపటానికి పూలువేసి ఘనంగా నివాళులు అర్పించారు.

## ప్రేమ విఫలమై యువకుడి ఆత్మహత్య

కంటోన్మెంట్, నవంబర్ 16 ప్రభాతవార్త: ప్రేమ విఫలమై మనోవేదనకు గురైన ఓ యువకుడు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన తుకారాంగేట్ పోలీసుస్టేషన్ పరిధిలో జరిగింది. ఇన్ స్పెక్టర్ ఆర్.ఎల్లప్ప తెలిపిన వివరాల ప్రకారం అడ్డగుట్ట సి-సెక్షన్ ప్రాంతానికి చెందిన నర్సింగ్ రావ్ కుమారుడు అరుణ్ కుమార్ (21), ప్రైవేట్ ఉద్యోగి అనే వ్యక్తి అదే ప్రాంతంలో ఉంటున్న బంధువుల అమ్మాయితో ప్రేమ వ్యవహారం కొనసాగింది. ఈ విషయం వారి కుటుంబ సభ్యులకు తెలియడంతో వారి ఇద్దరిని మందలించారు. తన ప్రేమ వ్యవహారం విఫలమైందని మనస్తాపం తో ఇంట్లో ఎవరు లేని సమయంలో ఫ్యాన్‌కు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నారు. కేసును తుకారాంగేట్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

### తాగునీటి సమస్యలపై అధికారులతో కార్పొరేటర్ సమావేశం



సికింద్రాబాద్, నవంబర్ 16 ప్రభాతవార్త : సీతాఫల్ మండిలో జలమండలి ద్వారా జరగాల్సిన పలు సమస్యల పరిష్కారం కోసం జలమండలి అధికారులతో కార్పొరేటర్ సామలహేమ సమావేశమయ్యారు. కొన్ని ప్రాంతాలలో తాజాగా పవర్‌బోర్‌లు అవసరం ఉన్నాయని వాటిని త్వరగా వేయాలని కోరారు. దీంతో పాటు డివిజన్‌లోని చాలా ప్రాంతాలలో డ్రైనేజీ సమస్యలు అధికంగా ఉన్నాయని తెలిపారు. వీటి పరిష్కారం కోసం అవసరమైతే నూతన డ్రైనేజీ పైప్‌లైన్‌ను ఏర్పాటు చేయాలని కోరారు. గత కొన్నిరోజులుగా తాగునీటి బిల్లులు వస్తున్నాయని తాగునీటి కనెక్షన్ దారులు ఫిర్యాదులు చేస్తున్నారని, ఈ సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. నీటి వినియోగదారులు తాగునీటి కనెక్షన్ క్యాన్‌నెంబర్‌కు ఆధార్ అనుసంధానం చేసుకోకపోవడం వల్లే నీటి బిల్లులు వస్తున్నాయని జలమండలి అధికారులు కార్పొరేటర్‌కు వివరించారు. ఈ సమావేశంలో జలమండలి డివిజనల్ జీఎం రమణారెడ్డి, డీజీఎం వై. కృష్ణ, మేనేజర్ వరుణ్‌లు పాల్గొన్నారు.

## సేఫ్టీ ఏర్పాట్లు ఉన్న వాటికే భవన నిర్మాణ అనుమతులు ఇవ్వాలి

### గ్రేటర్ హైదరాబాద్ సెంట్రింగ్ కాంట్రాక్ట్స్ అసోసియేషన్ నాయకులు


సమావేశంలో మాట్లాడుతున్న సెంట్రింగ్ కాంట్రాక్ట్స్ అసోసియేషన్ నాయకులు

ధర్నాచౌక్, నవంబర్ 16, ప్రభాతవార్త: భవన నిర్మాణంలో కార్మికులకు ఎటువంటి ప్రమాదాలు జరగకుండా సేఫ్టీ ఏర్పాట్లు చేసిన వాటికే జీహెచ్ఎంసీ భవన నిర్మాణానికి అనుమతి ఇవ్వాలని గ్రేటర్ హైదరాబాద్ సెంట్రింగ్ కాంట్రాక్ట్స్ అసోసియేషన్ అధ్యక్షులు పి.కృష్ణ, ప్రధాన కార్యదర్శి ఎం.డి.చాంద్‌పాషా, కోశాధికారి విష్ణువర్ధన్‌రెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం అసోసియేషన్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ భవన నిర్మాణంలో సెంట్రింగ్ పని చాలా ప్రమాదంతో కూడుకున్నదని, ఇంటి యజమానులు సెంట్రింగ్ కార్మికులకు ఎటువంటి ప్రమాదాలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. తాపీ మేస్త్రీలతో సంబంధం లేకుండా నేరుగా ఇంటి యాజమాన్యం బిల్డర్ అసోసియేషన్‌తో అగ్రిమెంట్ చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. అగ్రిమెంట్ చేసుకున్న తరువాతనే సెంట్రింగ్ పనులు చేయాలని కార్మికులకు సూచించారు. సెంట్రింగ్ కాంట్రాక్టర్స్ అగ్రిమెంట్ చేసుకునే విధంగా జోన్ అధికారులు కూడా శ్రద్ధ చూపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సలహాదారులు పి.లక్ష్మీ నారాయణ, ఇతర నేత లు కనకరాజు, శౌకత్, మక్బూల్, నీలం తో పాటు 22 జోన్లకు సంబంధించిన నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

## నానోటెక్నాలజీ శిక్షణా కార్యక్రమం ప్రారంభ


శాస్త్రీయ నృత్యం చేస్తున్న విద్యార్థులు

నిజాంపేట్, నవంబర్16 ప్రభాతవార్త: కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధి వీఎన్ఆర్‌వీజేఐఈటీ కళాశాలలో నానోమెటీరియల్, ఫ్యాబ్రికేషన్, క్యారెక్టరైజేషన్‌పై నాలుగు రోజుల శిక్షణా కార్యక్రమాన్ని బుధవారం ప్రారంభించారు. ఈ 2022 ఐఈఈఈ నానోటెక్నాలజీ సమ్మర్ స్కూల్‌ని ఐఈఈఈ హైదరాబాద్, ఐఈఈఈ వీఎన్ఆర్ వీజేఐఈటీ విద్యార్థి విభాగాలు సమిష్టిగా నిర్వహిస్తున్నాయి. ఈ కార్య క్రమానికి విశిష్ట అతిథులుగా ఐఐటీ హైదరాబాద్ భౌతికశాస్త్ర అసోసియేట్ ప్రొఫెసర్ డా.జె. సూర్యనారాయణ, ఐఈఈఈ ఎన్‌టీసీ హైదరాబాద్ వ్యవస్థాపక చైర్‌పర్సన్ డా.శివసుబ్రమణి, ఐఈఈఈ హైదరాబాద్ మధ్యంతర చైర్‌పర్సన్ అతుల్‌నేగి హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథులు మాట్లాడుతూ అతి సూక్ష్మస్థాయిలో ప్రతి పదార్థానికి లక్షణాలు మారిపోతాయని, అందుకే వాటిని సరైన పద్ధతిల్లో గుర్తించాలన్నారు. ఇటువంటి శిక్షణా కార్యక్రమంలో పాల్గొనడం వల్ల తమ రంగంలో పని చేస్తున్న నిపుణులు, నిష్ణాతులను కలిసి చర్చించి నేర్చుకోవడమే కాకుండా వారితో కలిసి పని చేసే అవకాశాలు రావచ్చునన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొని నైపుణ్యాలను పెంపొందించుకునే అవకాశాన్ని కల్పించిన వీఎన్ఆర్‌వీజేఐఈటీ కళాశాల యాజమాన్యాన్ని అభినందించారు. అనంతరం శాస్త్రీయ నృత్యంతో విద్యార్థులు అందరిని ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రధాన అధ్యాపకుడు డా.సి.డి నాయుడు, డా.సి.తిర్మల్, డా.బి.చెన్నకేశవరావు, ఐఈఈఈ ఎన్‌టీసీ చైర్‌పర్సన్ పద్మశాయి, కళాశాల డీన్‌లు, సంచాలకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## బాలికల వసతి గృహంలో వాటర్ ప్లాంట్ ప్రారంభం


వాటర్ ప్లాంట్‌ను ప్రారంభిస్తున్న వైస్ చాన్స్‌లర్ ప్రొ.రవీందర్

తార్నాక, నవంబర్ 16 ప్రభాతవార్త: ఓయూ లేడీస్ హాస్టల్లో లాటర్ డే సెయింట్స్(ఎల్‌డిఎస్) సహకారంతో ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్‌ను బుధవారం ఓ.యూ వైస్ చాన్సలర్ ప్రొ. రవీందర్ యాదవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వైస్ చాన్సలర్ ప్రొ.రవీందర్ యాదవ్ మాట్లాడుతూ విద్యార్థులకు రక్షిత మంచినీరు అందించాలనే ఉద్దేశంతో ప్లాంట్‌ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఆయన దాతలకు కృతజ్ఞతలు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎం. మనోహర్, క్రిస్టియన్ మైనార్టీస్ కమీషన్ వైస్ చైర్మన్ శంకర్ లూక్, ఎల్‌డిఎస్ జి.జాన్, ఎల్‌డిఎస్ రాష్ట్ర అధ్యక్షులు జితేంద్ర కుమార్, ఎం. మనోహర్, బాలికల హాస్టల్స్ డైరెక్టర్ డా. హిమబిందు తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ గృహకల్పలో మౌలిక వసతులు కల్పిస్తాం


కార్పొరేటర్ హేమలతకు సత్కరిస్తున్న రాజీవ్ గృహకల్పవాసులు

జీడిమెట్ల, నవంబర్ 16 ప్రభాతవార్త: కుత్బుల్లాపూర్ నియోజకర్గం సుభాష్‌నగర్ డివిజన్ పరిధి రాజీవ్ గృహకల్ప కమిటీ సభ్యులు బుధవారం కార్పొరేటర్ హేమలత సురేష్‌రెడ్డిని సన్మానించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ రాజీవ్ గృహలక్ష్మ సూరారం కాలనీలో రూ.35లక్షలతో రోడ్డును ఏర్పాటు చేస్తున్నామన్నారు. అదే విధంగా త్వరలోనే డ్రైనేజీ, మంచినీటి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. డివిజన్ పరిధిలో పలు అభివృద్ధి పనులకు రూ.5కోట్లు టెండర్ ప్రక్రియలో ఉన్నాయని, త్వరలోనే వాటిని మంజూరు చేయిస్తానన్నారు. అనంతరం కాలనీ సభ్యులు కార్పొరేటర్ హేమలత దంపతులను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ సురేష్‌రెడ్డి, కాలనీ సభ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### రియల్ ఎస్టేట్‌లో నష్టం వచ్చిందని..

## ఫ్యాన్‌కు ఉరివేసుకొని ఆత్మహత్య

కంటోన్మెంట్, నవంబర్ 16 ప్రభాతవార్త: రియల్ ఎస్టేట్ వ్యాపారంలో నష్టం వచ్చిందని మనస్తాపం చెంది ఓ వ్యక్తి ఫ్యాన్‌కుఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన మారేడ్‌పల్లి పోలీసుస్టేషన్ పరిధిలో జరిగింది. ఇన్‌స్పెక్టర్ నేతాజీ తెలిపిన వివరాల ప్రకారం.. వెస్ట్ మారేడ్‌పల్లి లక్ష్మి నివాస్ అపార్ట్‌మెంట్‌లో నివాసం ఉంటున్న గున్నాల రాజేశ్ (48), రియల్ ఎస్టేట్ వ్యాపారి వ్యాపార రంగంలో నష్టం వచ్చిందని ఆర్థిక ఇబ్బందులు తలెత్తాయని మనస్తాపం చెంది ఇంట్లో ఎవరు లేని సమయంలో బుధవారం ఫ్యాన్‌కు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. రాజేశ్ భార్య సురేఖ ఫిర్యాదు మేరకు మారేడ్‌పల్లి పోలీసులు కేసునమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. రాజేశ్‌కు ఒక కుమారుడు, ఒక కుమార్తె ఉన్నారు.

## ఆరోగ్య ప్రయోజనాలపై అవగాహన

ధర్నాచౌక్, నవంబర్ 16, ప్రభాతవార్త: దోమలగూడ ఏవీ కళాశాలలో విద్యార్థులు ఏర్పాటుచేసిన న్యూట్రిషనల్ ఫుడ్ ఫెస్టివల్ అందరినీ ఎంతో ఆకట్టుకుంది. బుధవారం ఏవీ కళాశాల విద్యార్థులతో పాటు వివిధ కళాశాలలకు చెందిన విద్యార్థులు తమ ప్రతిభను ప్రదర్శిస్తూ వివిధ రకాల పోషకాహార వంటలను తయారు చేసి వర్క్‌షాపులో ప్రదర్శించారు. న్యూట్రిషియన్ ఫుడ్‌వల్ల మనకు కలిగే ఆరోగ్య ప్రయోజనాలపై వారు అవగాహన కల్పించారు. విద్యార్థులు వర్క్‌షాపులో ఉంచిన వివిధ రకాల వంటకాలను ఏవీ కళాశాల ఎడ్యుకేషన్ సొసైటీ అధ్యక్షులు ప్రొఫెసర్ రాంచంద్రారెడ్డి, ఏవీ కళాశాల పూర్వ విద్యార్థులు, రిటైర్డ్ అధ్యాప కులు పరిశీలి చారు. ఏవీ కళాశాల ప్రాంగణం అంతా ఫుడ్ ఫెస్టివల్‌తో కిక్కిరిసి పోయింది. అతిథులు, సందర్శకులు అందరూ విద్యార్థులు తయారుచేసిన ఫుడ్ రుచి చూశారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ డాక్టర్ జగన్‌మోహన్‌రెడ్డి, కళాశాల ప్రిన్స్‌పాల్ సి.హెచ్.రాజలింగం, వైస్ ప్రిన్స్‌పాల్ పద్మ, పూర్వ అధ్యాపకులు గీత, భగవంత్‌రెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

## 4వ ఎడిషన్ ఇండియా సైన్స్ ఫెస్టివల్ వేదికగా హైదరాబాద్


ఇండియా సైన్స్‌ఫెస్టివల్ ఐ.ఎస్.ఎఫ్2023పోస్టర్‌ను విడుదల చేస్తున్న ఐటీ ఈసీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్ తదితరులు

బేగంపేట నవంబరు 16,ప్రభాతవార్త : జనవరి 2023లో జరగనున్న 4వ ఎడిషన్ ఇండియా సైన్స్ ఫెస్టివల్‌కు హైదరాబాద్ వేదిక కానుంది. ఫౌండేషన్ ఫర్ అడ్వాన్సింగ్ సైన్స్ అండ్ టెకా న్నలజీ ఇండియా (ఫాస్ట్ ఇండియా) తమ సైన్స్ కమ్యూనికేషన్ కార్యక్రమం 4వ ఎడిషన్ ఇండియా సైన్స్ ఫెస్టివ్ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను ఐ టీ ఈ సీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్,తెలంగాణా రాష్ట్ర ఇన్నోవేషన్ సెల్(టీ.ఎస్.ఐ.సీ) చెందిన ఛీఫ్ ఇన్నోవేషన్ ఆఫీసర్ డాక్టర్ శాంతా థౌతం,ఫాస్ట్ ఇండియా సీ ఈ ఓ జయంత్ కృష్ణ, రీసెర్చ్ అండ్ ఇన్నోవేషన్ సర్కిల్ ఆఫ్ హైదరాబాద్ (రిచ్) డైరక్టర్ జనరల్ అజిత్ రంగ్నేకర్, హైదరాబాద్ పబ్లిక్ స్కూలు బేగంపేట ప్రధానాధికారి డాక్టర్ మాధవ దేవ్ సరస్వత్‌లు ఆవిష్కరించారు. హైదరాబాద్ నగరంలో సైన్స్ టెక్నాలజీ, ఇన్నోవేషన్ పర్యావరణ వ్యవస్థ,అలాగే శక్తి వంతమైన విద్యా, విద్యార్థి సంఘాల కారణంగా పండుగ అత్యంత వేడుకగా నిర్వహించారు. ఈ సందర్భంగా జయేష్ రంజన్ ఐఏఎస్ మాట్లాడుతూ రాష్ట్రంలో సైన్స్, టెక్నాలజీ,ఇన్నోవేషన్ యొక్క సమగ్ర పర్యవరణ వ్యవస్థ పై సంభాషణలు మాత్రమే కాకుండా ప్రదర్శన,ప్రచారాలతో వివిధ జనభా శాస్త్రాల నుంచి విధ్యార్థులను చైతన్యం చేయడానికి హైదరాబాద్ ఆదర్శవంతమైన వేదికగా నిలుస్తుందన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఈ కార్యక్రమానికి అవసరమైన అన్ని రకాలు గా సహకరిస్తుందన్నారు. ఐఎస్ఎఫ్ 2023 కార్యక్రమంలో ప్రయోగ శాస్త్రంపై చర్యలు,ప్రదర్శినలు,పిల్లలకు వర్క్‌షాపులు,పాలసీ రౌండ్ టేబుల్స్,పుస్తక ఆవిష్కరణలు,ఫిల్మ్ స్క్రీనింగ్‌లు,ప్రదర్శనలు,పాఠశాల, కళాశాలల విద్యార్థులకు రాష్ట్ర వ్యాప్త పోటీలు నిర్వహించనున్నాయి. హెచ్‌పీఎస్ బేగంపేట ప్రిన్సిపాల్ డాక్టర్ మాధవ్ దేవ్ సరస్వత్ మాట్లాడుతూ తమ పాఠశాల ఐఎస్ఎఫ్ 2023కి ఆతిథ్యం ఇవ్వడం ఆనందంగా ఉందన్నారు. ఈ సందర్భంగా వివిధ రంగాలకు చెందిన వారి నందరినీ ఒకచోటకు చేర్చనుంది.


తెలంగాణ ప్రభుత్వం
హైదరాబాద్ మహానగర పాలక సంస్థ
GHMC
టెండరు ప్రకటన ('ఇ' ప్రొక్యూర్‌మెంట్ ద్వారా)

నెం. 40/EE/GHMC/Div-21/2022-23,(ఐటమ్ నెం.1 నుండి 11 వరకు) తేదీ: 16.11.2022న 'ఇ'ప్రొక్యూర్ మెంట్ ద్వారా (11) పనులకుగాను అంచనా విలువ: రూ.262.50 లక్షలతో టెండర్లు పిలువబడు చున్నవి. బిడ్‌ల అమ్మకము 'ఇ' ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్‌ప్లేస్‌లో 17.11.2022న సా.4.00గం.ల నుండి లభ్యమగును. బిడ్‌ల సమర్పణకు చివరి తేదీ: 21.11.2022న సా.4.00గం.లు. బిడ్‌ల అమ్మకము సమర్పణకు ఒక గంట ముందుగా ముగుస్తుంది. మరిన్ని వివరములకు వెబ్‌సైట్ https://tender.telangana.gov.in నుండి పొందవచ్చును.
సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, చందానగర్ డివిజను-21, SLP జోన్, GHMC.
DIPR.No.9091-PP/CL/Advt/1/2022-23 తేదీ: 16.11.2022

**PUBLIC NOTICE**

The General Public hereby informed that **CHITTARANJAN ACHARYA S/o Late. JANGANNATH ACHARYA,** aged about 45 years, Occ: Business, R/o Plot No.1023, Absestos Colony, Kukatpally, Hyderabad., has approached the Shriram City Union Finance Ltd., Chanda Nagar Branch, Hyderabad., by put his documents by way of Mortgage in respect of Schedule of Property to secure the future Liability towards Loan amount. If any person or person's having any objections, Right, claim, title, interest over the Schedule of Property shall approach the undersigned with support of their claim within seven days, failing which the loan amount shall be sanctioned **CHITTARANJAN ACHARYA S/o Late. JANGANNATH ACHARYA,** and no claim or no objection of any kind thereafter will be entertained.

**SCHEDULE OF THE PROPERTY**

All that the House Bearing No.4-42-P, No.1172, on Plot No.1172 admeasuring 118.67 Sq.Yds, along with Built up area of 200 Sfts, in Survey Nos.348 to 351, 352/Part, 357/Part and 358/Part, Situated at Asbestos Hills Colony, Jagadgirigutta, Kukatpally Village and Circle, GHMC Limits, Balanagar Mandal, Ranga Reddy District., and bounded by: North: House of Plot No.1173, South: House of Plot No.1171, East: 20'-0" Wide Road, West: House of Plot No.1154.

Sd/- R. VENKATESHWAR RAO
Advocate
# 5-3-29, Near Ramalayam Temple, Kukatpally, Hyderabad-72.
Cell: 9391093566, 8519985749.

**IN THE COURT THE HON'BLE I ADDITIONAL JUNIOR CIVIL JUDGE Cum V METROPOLICE MAGISTRATE, Medchal Malkajgiri District AT MALKAJGIRI, Hyderabad**
**O.S.No.40 of 2020**

Between:
**M. Naranaya Swamy** ...Plaintiff
And
**M/s Kotak Builders and Developers (P) Ltd. and others** ...Defendants

To,
1.Chandram Srinivas Rao, S/o C.Surya Rao
2.Malpampaka Satyanarayana S/o C.Suryanarayana
**Defendant No.3 and 4**

Please take notice that O.S.No.40 of 2020 on the file of the Hon'ble I Additional Senior Civil Judge-cum-V Metropolitan Magistrate, Medchal Malkajgiri District-T.S., filed against you stands posted on 13.12.2022 for your appearance. You may either appear in person or through Counsel in the said Court at 10.30 a.m. In case if fail to attend on above, the will be decided in the your absence.

BY ORDER OF COURT
**Dasari Rama Mohan Rao, Advocate**
24-1-1/3, Shivapuri Colony, Malkajgiri, Hyderabad.
**Mobile: 9908097627**

**IN THE COURT OF THE HON'BLE IX ADDITIONAL CHIEF JUDGE, CITY CIVIL COURT: AT HYDERABAD**
**O.S.NO. 217 Of 2021**

Between :
**Gandham Shanker** ...Plaintiff
AND
**Prakash Jaiswal & Others** ...Defendants

To,
**D1.** Prakash Jaiswal, S/o. Late Laxman Prasad, Aged about: 71 Years, R/o.H.No. 19-1-31, Devi Bagh, Hyderabad.
**D2.** Lata, D/o. Prakash Jaiswal, W/o. Vijay Kumar Jaiswal, Aged about: 42 Years, R/o. H.No.19-1-31, Devi Bagh, Hyderabad.
**D3.** Reena Jaiswal, D/o. Prakash Jaiswal, W/o. Dr.Jiten Jaiswal, Aged about : 36 Years, R/o. H.No.19-1-31, Devi Bagh, Hyderabad.
**D4.** Asha, D/o. Prakash Jaiswal, W/o. Pradeep Kumar, Aged about: 50 Years, R/o. H.No.19-1-31, Devi Bagh, Hyderabad.
**D5.** Veena Jaiswal, D/o. Prakash Jaiswal, W/o. Sanjay Jaiswal, Aged about: 42 Years, R/o. H.No.20-3-40, Doodh Bowli, Hyderabad.
**D6.** Harinarayana Prakash Jaiswal, S/o. Prakash Laxman Prasad Jaiswal, Aged about: 40 Years, R/o. H.No.19-1-31, Devi Bagh, Hyderabad.
**D7.** Purshottam, S/o. Madan Lal Goyanka, Aged about: 48 Years, R/o. Biharilal Nagar, Jalna, Maharashtra.

Please take notice that the above named Plaintiff have filed the above O.S.No.217 of 2021 against you and others and the above case is posted to 08-12-2022, for your appearance kindly appear before the above court on the above said date at 10.30 A.M. by person or through a pleader failing which the Hon'ble court will be decide the matter on merits.

**//BY ORDER OF THE COURT//**
**Sd/- M/s. VISHAL KEDIA**
Advocates & Associates
21-7-763, Rikabgunj, Hyderabad-2,
**T.S. 9391066568.**
**Counsel For Plaintiffs**

**IN THE COURT OF THE HON'BLE IX ADDITIONAL CHIEF JUDGE, CITY CIVIL COURT: AT HYDERABAD**
**I.A. NO. 651 Of 2021**
**IN**
**O.S.NO. 217 Of 2021**

Between :
**Gandham Shanker** ...Petitioner/Plaintiff
AND
**Prakash Jaiswal & Others** ...Respondents/Defendants

To,
**R1.** Prakash Jaiswal, S/o. Late Laxman Prasad, Aged about: 71 Years, R/o.H.No. 19-1-31, Devi Bagh, Hyderabad.
**R2.** Lata, D/o. Prakash Jaiswal, W/o. Vijay Kumar Jaiswal, Aged about: 42 Years, R/o. H.No.19-1-31, Devi Bagh, Hyderabad.
**R3.** Reena Jaiswal, D/o. Prakash Jaiswal, W/o. Dr.Jiten Jaiswal, Aged about : 36 Years, R/o. H.No.19-1-31, Devi Bagh, Hyderabad.
**R4.** Asha, D/o. Prakash Jaiswal, W/o. Pradeep Kumar, Aged about: 50 Years, R/o. H.No.19-1-31, Devi Bagh, Hyderabad.
**R5.** Veena Jaiswal, D/o. Prakash Jaiswal, W/o. Sanjay Jaiswal, Aged about: 42 Years, R/o. H.No.20-3-40, Doodh Bowli, Hyderabad.
**R6.** Harinarayana Prakash Jaiswal, S/o. Prakash Laxman Prasad Jaiswal, Aged about: 40 Years, R/o. H.No.19-1-31, Devi Bagh, Hyderabad.
**R7.** Purshottam, S/o. Madan Lal Goyanka, Aged about: 48 Years, R/o. Biharilal Nagar, Jalna, Maharashtra.

Please take notice that the above named Plaintiff have filed the above O.S.No.217 of 2021 against you and others and the above case is posted to 08-12-2022, for your appearance kindly appear before the above court on the above said date at 10.30 A.M. by person or through a pleader failing which the Hon'ble court will be decide the matter on merits.

**//BY ORDER OF THE COURT//**
**Sd/- M/s. VISHAL KEDIA**
Advocates & Associates
21-7-763, Rikabgunj, Hyderabad-2,
**T.S. 9391066568.**
**Counsel For Plaintiffs**

# సమస్యలకు అనుగుణంగా నిధులు కేటాయిస్తాం : ఎమ్మెల్యే



డివిజన్లలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి, కార్పొరేటర్ నవజీవన్‌రెడ్డి తదితరులు

**హయత్‌నగర్, నవంబరు 16 ప్రభాతవార్త:** నియోజకవర్గ పరిధిలోని అన్ని కాలనీలకు కనీస సదుపాయాలు కల్పించి సమస్యలు లేకుండా చూస్తామని ఎల్.బి.నగర్ ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్‌రెడ్డి అన్నారు. హయత్‌నగర్ డివిజన్ పరిధిలోని హుడాసాయినగర్, శారదానగర్, మైత్రివిహార్, పర్వత్‌నగర్, చాకలిబస్తి, శాంతివనమ్‌టౌన్‌షిప్, డిఫెన్స్‌కాలనీ, మిదాని కాలనీ, బంజారాకాలనీ, సూర్యనగర్, పద్మాలయకాలనీ, సిద్ది వినాయక్‌నగర్ కాలనీలలో 5.50 కోట్ల రూపాయలతో చేపట్టనున్న బీటీ రోడ్లు, సీసీరోడ్లు, భూగర్భ డ్రైనేజీ పను లకు ఆయన బుధవారం కార్పొరేటర్ కళ్లెం నవజీవన్‌రెడ్డితో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ పెరుగుతున్న జనాభాఅవసరాలకు అనుగుణంగా కాల నీలు విస్తరిస్తున్నాయని ఆయా కాలనీలలో సమస్యల తీవ్రత నుబట్టి నిధులను కేటాయించి పనులు పూర్తి చేస్తామన్నారు. ఈ క్రమంలో నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో తీసుకు వెళ్లి తెలంగాణలోనే ఆదర్శంగా తీర్చిదిద్దుతానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ సామతిరుమల్‌రెడ్డి, టీఆర్ఎస్ హయత్‌నగర్ డివిజన్ కమిటీ అధ్యక్షుడు చెన్నగోని శ్రీధర్‌గౌడ్, నాయకులు భాస్కర్‌సాగర్, గుడాల మల్లేష్, మల్లీశ్వరి, స్కైలాబ్, రాకేష్‌కుమార్, హరికృష్ణ పాల్గొన్నారు.

# దశల వారీగా వార్డుల అభివృద్ధి : చైర్‌పర్సన్ అనురాధ రాంరెడ్డి



అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేస్తున్న చైర్‌పర్సన్ అనురాధ, కౌన్సిల్ ఫ్లోర్ లీడర్ ఐలయ్య తదితరులు

**తుర్కయంజాల్, నవంబర్ 16 ప్రభాతవార్త :** తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని ప్రతి కాలనీ అభివృద్ధికి సహకరిస్తా నని చైర్ పర్సన్ మల్‌రెడ్డి అనురాధ రాంరెడ్డి పేర్కొన్నారు. బుధవారం కమ్మగుడ ఇందిరమ్మ కాలనీలో రూ.40లక్షలతో సీసీ రోడ్డు పనులను కౌన్సిల్ ఫ్లోర్ లీడర్, కోశికే ఐలయ్య ఆధ్వర్యంలో సీసీరోడ్డుపనులను చైర్‌పర్సన్ అనురాధ ప్రారం భించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మున్సిపాలి టీ పరిధిలోని ప్రతి కాలనీలో సమస్యలను దశల వారీగా పరిష్కరిస్తానన్నారు. అభివృద్ధి కార్యక్రమాల కోసం తన వం తు సహకారం ఎల్లప్పుడు ఉంటుందని తెలిపారు. ఈ కార్య క్రమంలో కో ఆప్షన్ సభ్యులు కాకుమాను మరియమ్మ చెన్నయ్య, స్థానిక నాయకులు హన్మంతుగౌడ్, రాజునాయక్, శంకర్, బిక్షపతి, గౌని రాజుగౌడ్, మహేష్‌గౌడ్, పాషా, అజయ్‌గౌడ్, సైదులు, ఆనంద్, హనుమంత్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# మాజీ కౌన్సిలర్ ఆంబోతు దశరథ నాయక్ హఠాన్మరణం



దశరథ నాయక్ భార్యను ఓదారుస్తున్న మంత్రి సబితారెడ్డి

**సరూర్‌నగర్, నవంబర్ 16 ప్రభాతవార్త:** బడంగ్‌పేట్ కార్పొ రేషన్‌లోని మల్లాపూర్ బాలాజీనగర్‌కు మాజీ కౌన్సిలర్, సీనియర్ నాయకుడు ఆంబోతు దశరథ నాయక్ బుధవారం కార్డియాక్ అరెస్ట్ కావడంతో ఆసుపత్రిలోని తుదిశ్వాస విడి చారు. గిరిజన నాయకుల్లో బాగా గుర్తింపు పొందిన దశరథ బడంగ్‌పేట్ నగర పంచాయతీ 13వవార్డు నుండి కౌన్సిలర్ గా గెలిచి స్థానిక ప్రాంతాల అభివృద్ధికి కృషి చేశాడు. దశరథ నాయక్ మరణ వార్త తెలుసుకున్న మంత్రి సబితా ఇంద్రారెడ్డి హుటాహుటిన బాలాజీనగర్‌కు చేరుకొని భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. నాయక్ మృతి పట్ల దిగ్భ్రాంతి చెందిన ఆమె విచారం వ్యక్తం చేశారు. అనంతరం దశరథ భార్య జమునను తల్లిని పరామర్శించారు. కుటుంబానికి అండగా ఉండి అన్ని విధాల ఆదుకుంటామని సబితారెడ్డి హామీనిచ్చారు. కార్పొరేటర్ జెనిగె భారతమ్మ కొమురమ్మయాదవ్, బొర్ర జగన్‌రెడ్డి, పోరెడ్డి వెంకట్‌రెడ్డి, దండు గణేష్ ముదిరాజ్, ఖలీల్ పాష తదితరులు విచారం వ్యక్తం చేశారు.

**దశరథ మృతి పట్ల మేయర్, కాంగ్రెస్ నేతల విచారం**

మాజీ కౌన్సిలర్ దశరథ నాయక్ మృతి పట్ల బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి, మాజీ వైస్ చైర్మన్ చిగిరింత నర్సింహారెడ్డి, కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ వంగేటి ప్రభాకర్‌రెడ్డి, కార్పొరేటర్లు నేనావత్ బాలు నాయక్, పెద్దబావి సుదర్శన్‌రెడ్డి, ఎర్ర జైహింద్ తదితరులు తీవ్ర విచారం వ్యక్తం చేశారు.

# ఈ నెల 24 నుండి సంతోష్‌నగర్ శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయ 34వ అధ్యయన బ్రహ్మోత్సవాలు



**సైదాబాద్, నవంబరు 16 ప్రభాతవార్త:** న్యూ సంతోష్‌నగర్ కాలనీలోని శ్రీ పద్మావతి గోదా సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయం 34వ అధ్యయన బ్రహ్మోత్సవాలకు ముస్తాబయింది. ఈ నెల 24వతేది గురువారం నుండి 26వ తేది శనివారం వరకు అధ్యయన ఉత్సవాలను, 27వ తేది ఆదివారం నుండి డిసెంబరు ఒకటో తేది గురు వారం వరకు బ్రహ్మోత్సవా లను ఘనంగా నిర్వహించను న్నారు. యజ్ఞాచార్యులు వట్టికోట రామాచార్యులు, దేవాలయ ప్రధాన అర్చకులు నల్లదీగ శ్రీనివాసాచార్యులు ఆధ్వర్యంలో పాంచరాత్ర ఆగమశాస్త్ర ప్రకారంగా ఉత్సవాలను వైభవంగా నిర్వహించనున్నారు. దేవాలయంలో జరిగే 34వ అధ్యయన బ్రహ్మోత్సవాలలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారిక కృపకు పాత్రులు కావాలని దేవాలయం ప్రధాన అర్చకులు నల్లదీగ శ్రీనివాసాచార్యులు, కార్యనిర్వాణాధికారిణి జయంతి, దేవస్థాన వ్యవస్థాపక ధర్మకర్త చైర్మన్ కె.యుగంధర్‌రెడ్డిలు కోరారు.

# నిబంధనలమేరకే నిత్యా హోమ్స్ ప్రహరీ గోడలను కూల్చివేసారు

## తనపై బురద జల్లడం సమంజసం కాదు : జిట్టా



ముఖద్వారాన్ని ఏర్పాటు చేసిన గేటును చూపిస్తున్న జిట్టా

**వనస్థలిపురం, నవంబర్ 16 ప్రభాతవార్త :** హయత్‌నగర్ డివిజన్ పరిధిలోని కమలానగర్ లోని నిత్యా హోమ్స్ ముఖః ద్వారం ప్రహరీ గోడల కూల్చివేతలో తన ప్రమేయంలేదని మాజీకార్పొరేటర్ జిట్టా రాజశేఖర్‌రెడ్డి పేర్కొ న్నారు. వనస్థలిపురం లోని తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నిత్యా హోమ్స్ గేటెడ్ కమ్యూనిటీ కాదని, గ్రామ పంచాయతీ లేఅవుట్‌లో వ్యక్తిగత ఇళ్లనిర్మాణానికి గ్రేటర్ నుండి అనుమతులు పొంది 35 ఇళ్లు నిర్మించుకున్నారన్నారు. ఇతరులు వెళ్లకుండా కాలనీ చుట్టూ ప్రహరీలు నిర్మించుకున్నారని, తన పొలానికి వెళ్లడానికి దారి లేదని గ్రేటర్ అధికారులకు ఫిర్యాదు చేసామన్నారు. అధికా రులు అన్ని విషయాలు పరిశీలించిన తర్వాతనే అనుమతులు లేకుండా నిర్మించిన ప్రహరీ, ముఖఃద్వారాన్ని కూల్చివేయడం జరిగిందన్నారు. నిత్యా హోమ్స్ నివాసుల ముఖఃద్వారంతో పాటు లోపలికి వెళ్లకుండా గేటును ఏర్పాటుచేసి ఇతరులు వెళ్లకుండా వాచ్‌మెన్ ఏర్పాటు చేయడం ఎంతవరకు సమం జసమన్నారు. తనపై తప్పుడు ఆరోపణలు చేయడం సమం జసం కాదన్నారు.

# అభివృద్ధి పనులపై జడ్సీతో కార్పొరేటర్ శాంతిశేఖర్ చర్చలు



జోనల్ కమీషనర్ పంకజను సన్మానిస్తున్న స్టాండింగ్ కమిటీ సభ్యులు శాంతి సాయిజన్ శేఖర్

**నాచారం, నవంబర్ 16 ప్రభాతవార్త:** నాచారం డివిజన్ పరిధి లో పరిధిలో కొనసాగుతున్న వివిధ అభివృద్ధి పనులపై జోనల్ కమీషనర్ పంకజతో స్టాండింగ్ కమిటీ సభ్యురాలు, కార్పొరేటర్ శాంతిసాయిజన్ శేఖర్ మాట్లాడారు. పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తయ్యేలా చూడాలని వారు కోరా రు. ఈ సందర్భంగా జెడ్‌సీని కార్పొరేటర్ ఘనంగా సన్మానిం చారు. ఈ కార్యక్రమంలో నాయకులు మేకల ముత్యం రెడ్డి, కట్టబుచ్చన్నగౌడ్, చంద్రశేఖర్, సుగుణాకర్ రావు, శ్రీనివాస్, సాయిజన్ శేఖర్ తధితరులు పాల్గొన్నారు.

# ఏఐటీయూసీ జిల్లా కార్యవర్గంలో హయత్‌నగర్, అబ్దుల్లాపూర్‌మెట్ నాయకులకు చోటు

**హయత్‌నగర్, నవంబరు 16 ప్రభాతవార్త:** ఏఐటీయూసీ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులుగా అజ్మీర్ హరిసింగ్‌నాయక్, కార్యదర్శులుగా ఆమనగంటి వెంకన్న, కార్యవర్గ సభ్యులుగా రమావత్ సక్రునాయక్, దాసరి ప్రసాద్, కౌన్సిల్ సభ్యులుగా మందుల కృష్ణ, కేతరాజు నర్సింహ, శ్రీనివాస సాగర్, జెట్టికాశీ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈనెల 15న శేరిలింగంపల్లిలో జరిగిన ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్(ఏఐటీయూసీ)రంగారెడ్డి జిల్లా ఏడవ మహాసభలో వీరిని ఎన్నుకున్నారు.

# నేషనల్ ఎయిర్‌గన్ చాంఫియన్ షిప్‌లో క్రీడాకారులకు పతకాలు



పతకాలను సాధించిన క్రీడాకారులు

**మలక్‌పేట, నవంబర్ 16 ప్రభాతవార్త :** సౌత్‌జోన్ నేషనల్ ఎయిర్‌గన్ చాంఫియన్‌షిప్ – 2022లో తెలంగాణ క్రీడాకా రులు తమ సత్తాను చాటారు. తెలంగాణ ఎయిర్‌గన్ అసోసి యేషన్ ప్రెసిడెంట్ ఎం.లక్ష్మిచైతన్య ఆధ్వర్యంలో జరిగిన పోటీలలో 4బంగారు పతకాలు, 2 కాంస్య పతకాలను క్రీడా కారులు సాధించారు. ఈ సందర్భంగా లక్ష్మి మాట్లాడుతూ తమిళనాడులో జరిగిన పోటీలలో రాష్ట్రంనుండి 10 మంది క్రీడాకారులు పాల్గొన్నారని వారిలో ఎం.నాగఅక్షయ బంగా రు, కాంస్య , కె.దివ్యరాణి, కె.స్టెల్లా దీపిక, ఎం.లక్ష్మిచైతన్య లు బంగారు, కె.రచ్చెల్ కాంస్య పతకాలు సాధించారని తెలిపారు. ఈ సందర్భంగా పతకాలు సాధించిన క్రీడా కారులను ఘనంగా సత్కరించారు.

# రిజిస్ట్రేషన్ సమస్యను పరిష్కరిస్తూ జీవో జారీ చేయడం అభినందనీయం



లోకేష్‌కుమార్‌ను సన్మానిస్తున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

**ఎల్.బి.నగర్, నవంబర్ 14 ప్రభాతవార్త :** ఎల్బీనగర్ నియో జకవర్గంలో రిజిస్ట్రేషన్‌సమస్యను పరిష్కరిస్తూ నూతన జీవో ను జారీచేయడం అభినందనీయమని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవీరెడ్డి సుధీర్‌రెడ్డి పేర్కొన్నారు. నియోజకవర్గంలోని 33 కాలనీలకు చెందిన ఇళ్ల స్థలాలను రిజిస్ట్రేషన్ చేసేందుకు వీలుగా ఉత్తర్వులు జారీ విడుదల చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం నియోజకవర్గానికి చెందిన పలు కాలనీల ప్రతినిధులు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేశ్‌కుమార్‌ను బీఆర్కేఆర్ భవన్‌లో కలిసి శాలువాలతో సత్కరించి జ్ఞాపికలను, పుష్ప గుచ్చాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లా డుతూ నియోజకవర్గంలో దశాబ్దకాలంగా కాలనీవాసులు ఎదుర్కొంటున్న సమస్యకు ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆర్ ప్రత్యేక చొరవ తీసుకొని జీవో విడుదల చేయడం పట్ల వందలాది కుటుంబాలకు లాభం చేకూరుతుందన్నారు. జీవో 118 విడుదల చేయడంపట్ల సోమేష్‌కుమార్‌కు కృతజ్ఞ తలు తెలియజేశారు. నియోజకవర్గానికి చెందిన పలువురు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఉప్పల్‌లో రూ.33లక్షలతో సిసి రోడ్డు పనులు : ఎమ్మెల్యే బేతి



పనులు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బేతి, కార్పొరేటర్ రజిత

**ఉప్పల్, అక్టోబరు 16 ప్రభాతవార్త :** ఉప్పల్ డివిజన్ హను మాన్‌నగర్‌లో రూ.33లక్షల వ్యయంతో చేపడుతున్న సిసి రోడ్డు పనులను బుధవారం ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి, కార్పొరేటర్ మందముల్ల రజితపరమేశ్వర్‌రెడ్డిలు ప్రారం భించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎంతో కాలంగా పెండింగ్‌లో ఉన్న పనులను ఉన్నతాధికారులతో చర్చించి పూర్తి చేయిస్తున్నామన్నారు. గత వర్షాకాలంలో తీవ్ర ఇబ్బందులుపడ్డ కాలనీవాసులకు ముంపు సమస్య తప్పించేం దుకు ప్రత్యేకంగా నిధులు మంజూరు చేయించి పనులు చేపడుతున్నామన్నారు. నాలా వైపు ప్రత్యేకంగా రిటర్నింగ్ వాల్‌నిర్మించి మరో సారి వరద నీరు రాకుండా తగు చర్యలు తీసుకుంటున్నామని కార్పొరేటర్ రజితరెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్‌ఇంజనీర్ నాగేందర్, ఎఇ వసంత, డిజిఎం రజనీకాంత్‌రెడ్డి, కాలనీ అధ్యక్షుడు గంటా రవీందర్ రెడ్డి, కోమటిరెడ్డి కృష్ణారెడ్డి, చీపురుపల్లి నాగరాజు, బాకారం లక్ష్మణ్, సల్ల ప్రభాకర్‌రెడ్డి, టిఆర్ఎస్ నేతలు సర్వ బాబు, వేముల సంతోష్‌రెడ్డి, మస్క సుధాకర్, పల్లె నర్సింగ్‌రావు, టంటం వీరేష్, వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పేద గృహిణి వైద్యానికి ఎంపి రంజిత్‌రెడ్డి సాయం



సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేస్తున్న ఎంపి రంజిత్‌రెడ్డి

**సరూర్‌నగర్, నవంబర్ 16 ప్రభాతవార్త:** పేద గృహిణి వైద్య చికిత్సకు చేవెళ్ల ఎంపి డాక్టర్ గడ్డం రంజిత్‌రెడ్డి అండగా నిలిచారు. ఈ మేరకు సిఎం రిలీఫ్ ఫండ్ నుండి రూ.60 వేల ఆర్థిక సాయం అందించారు. మీర్‌పేట్ కార్పొరేషన్‌లోని జనప్రియా మహానగర్‌కు చెందిన ఎస్.లావణ్య అనే గృహిణి తీవ్రఅనారోగ్య సమస్యలతో ఆసుపత్రిలో చేరగా అక్కడి వైద్య ఖర్చులు భరించలేని కుటుంబ సభ్యులు స్థానిక కార్పొరేటర్ పిడుగు ప్రమీల యాదగిరి ముదిరాజ్‌ను ఆశ్రయించారు. ఈ నేపథ్యంలో కార్పొరేటర్ ఎంపి రంజిత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్ళ గా వెంటనే స్పందించిన ఆయన సిఎం రిలీఫ్‌ఫండ్‌కు దరఖాస్తు చేయించి తన సిఫారసుతో రూ.60వేలను తక్షణ సాయం మంజూరు చేయించారు. ఈ చెక్కును తన కార్యాల యంలో ఆయన లావణ్య కుటుంబ సభ్యులకు అందజేశారు.

# సమస్యల పరిష్కారానికి కృషి : భాగ్యలక్ష్మి



డివిజన్‌లో పర్యటిస్తున్న కార్పొరేటర్ భాగ్యలక్ష్మి

**మలక్‌పేట, నవంబర్ 16 ప్రభాతవార్త :** మూసారాంబాగ్ డివిజన్‌లోని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని డివిజన్ కార్పొరేటర్ బొక్క భాగ్యలక్ష్మి పేర్కొన్నారు. డివిజన్‌లోని పలుప్రాంతాల్లో పాదయాత్ర చేస్తూ ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. డ్రైనేజీ మ్యాన్‌హోల్స్ నిర్మాణం, చెత్త, స్వీపింగ్ సమస్యలు, తేజ్‌నగర్ పార్కులు మెయిన్‌టైన్స్ నిరు పయోగంగా ఉన్న వ్యాయామశాల, చెట్ల కొమ్మల ట్రిమి ంగ్ తదితర సమస్యల గురించి ప్రజలు ఆమె దృష్టికి తీసుకువ చ్చారు. వెంటనే ఆమె స్పందించి సంబంధిత అధికారులతో మాట్లాడి త్వరలో సమస్యలు పరిష్కరిస్తానని హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో సందడి సురేందర్‌రెడ్డి, రమేష్‌రెడ్డి, యాదగిరి, సురేందర్, కొప్పుల దినేష్, వరప్రసాద్, మోహన్, శ్రీదేవి, తులసి, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# పేద విద్యార్థికి ఉప్పల ఫౌండేషన్ చేయూత

**ఎల్.బి.నగర్, నవంబర్ 14 ప్రభాతవార్త :** ఉప్పల ఫౌండేషన్ నిరుపేదలకు అండగా నిలుస్తుందని రాష్ట్ర పర్యాటక శాఖ అభివృద్ధి చైర్మన్ ఉప్పల శ్రీనివాస్‌గుప్త పేర్కొన్నారు. పేద ఆర్యవైశ్య విద్యార్థికిపై చదువుల కోసం నాగోలు ఉప్పల కార్యాలయంలో బుధవారం రూ.10వేల ఆర్థిక సహాయాన్ని శ్రీనివాస్‌గుప్తా అందజేశారు. నల్గొండ జిల్లా మునుగోడుకు చెందిన పామునిగుండ్ల నవీన్ కుమారుడు రాకేష్ బీఫార్మసీ చదువు కోసం ఉప్పల ఫౌండేషన్ తరపున ఆర్థిక సహాయం అందజేయడం జరిగిందని శ్రీనివాస్‌గుప్త పేర్కొన్నారు.

# త్వరలో మార్కెట్‌లో సమస్యలు పరిష్కారం : ఎమ్మెల్యే బలాల



నాయకులు, అధికారులతో చర్చిస్తున్న ఎమ్మెల్యే బలాల

**మలక్‌పేట, నవంబర్ 16 ప్రభాతవార్త :** మలక్‌పేట మహ బూబ్ మాన్షన్‌మార్కెట్‌లో నెలకొన్న సమస్యలు త్వరలో పరి ష్కారమవుతాయని ఎమ్మెల్యే అహ్మద్ బలాల పేర్కొన్నారు. సోమవారం మార్కెట్‌లో పర్యటించిన ఎమ్మెల్యేకు చైర్మన్ అనితానాయక్, వైస్ చైర్మన్ కొరుదు భూమేశ్వర్, ఎస్‌జీఎస్ దామోదర్, డైరెక్టర్లు, వ్యాపారస్తులు డ్రైనేజీ సమస్యతోపాటు పలు సమస్యగురించి వివరించారు. దీంతో ఎమ్మెల్యే జోనల్ కమిషనర్ అశోక్‌సామ్రాట్, చైర్మన్, వైస్‌చైర్మన్, డిసి జయం త్, ఇతర అధికారులతో కలిసి సమావేశాన్ని నిర్వహించారు. మార్కెట్‌లో నెలకొన్న డ్రైనేజీ సమస్య పరిష్కారంకోసం ప్రతిపాదనలు సిద్దం చేయాలని ఎమ్మెల్యే బలాల సంబంధిత అధికారులను ఆదేశించారు. అదే విధంగా పారిశుద్ధ్యం, వీధి దీపాలు, రోడ్డు నిర్మించడానికి ప్రతిపాదనలు రూపొందించాల ని పేర్కొన్నారు.

# ఎల్‌బినగర్ అసెంబ్లీ బిజెపి కన్వీనర్‌గా కొత్త రవీందర్‌గౌడ్



కొత్త రవీందర్‌గౌడ్‌ను సన్మానిస్తున్న బిజెపి నాయకులు

**వనస్థలిపురం, నవంబర్ 16 ప్రభాతవార్త :** ఎల్‌బినగర్ అసెం బ్లీ బిజెపికన్వీనర్‌గా చింతలకుంటకు చెందిన సీనియర్ బిజెపి నాయకుడు కొత్త రవీందర్‌గౌడ్ నియమితులయ్యారు. ఈ మే రకు రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు బండి సంజయ్‌కుమార్ నియా మకపు ఉత్తర్వులు జారీ చేసారు. 1983లో ఎబివిపిలో విద్యార్థి నాయకుడిగా పని చేసిన రవీందర్‌గౌడ్ 2000 సం వత్సరంలో ఎల్‌బినగర్ అధ్యక్షుడిగా, 2009లో రాష్ట్ర గీతా సెల్ కన్వీనర్‌గా, 2017లో ఎల్‌బినగర్ అసెంబ్లీ కన్వీనర్‌గా పని చేసారు. ఆయన చేసిన సేవలను పార్టీ గుర్తించి 2వసారి ఎల్‌బినగర్ అసెంబ్లీ కన్వీనర్‌గా నియమించింది. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ తనపై నమ్మకంతో కన్వీ నర్ బాధ్యతలు అప్పగించినందుకు బండి సంజయ్, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, డాక్టర్ లక్ష్మణ్, నల్లు ఇంద్రసేనారెడ్డి, అర్బన్ జిల్లా అధ్యక్షుడు సామ రంగారెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు. వనస్థలిపురం కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వర్ రెడ్డి, డివిజన్ అధ్యక్షుడు నూతి శ్రీనివాసరావు, అధికార ప్రతినిధి తడకమళ్ల విజయ్‌కుమార్, మాజీ కౌన్సిలర్ నీళ్ల అంజన్‌కుమార్‌గౌడ్, జక్కిడి ప్రభాకర్‌రెడ్డి, కాటం క్రాంతిగౌడ్, నాయిని శ్రీకాంత్‌రెడ్డి తదితరులు శాలువాతో సత్కరించారు.

# బడంగ్‌పేట్ మున్సిపల్ క్రీడా మైదానాన్ని పరిశీలించిన మేయర్



అభ్యర్థులతో మాట్లాడుతున్న మేయర్ పారిజాత

**సరూర్‌నగర్, నవంబర్ 16 ప్రభాతవార్త:** బడంగ్‌పేట్ మున్సి పల్ కార్పొరేషన్‌లోని దావూద్‌ఖాన్‌గూడలో ఉన్న మున్సిపల్ మైదానాన్ని ప్రజలు ఉపయోగించుకోవడం పట్ల మేయర్ చిగి రింత పారిజాత నర్సింహారెడ్డి హర్షం వ్యక్తం చేశారు. బుధ వారం ఉదయం క్రీడా స్థలంలో మార్నింగ్ వాకర్స్, ఎస్ఐ, కానిస్టేబుల్ పరీక్షలకు సిద్ధం అవుతూ వర్కవుట్స్ చేస్తున్న అభ్యర్థులను మేయర్ పలకరించారు. ఈ సందర్భంగా ఆమె మైదానం వల్ల కలుగుతున్న ప్రయోజనాల గురించి అడిగి తెలుసుకున్నారు. అంతకు ముందు మేయర్ 20వ డివిజన్ లోని శ్రీ విద్యాటౌన్ షిప్ కాలనీలో ప్రజలను కలిసి సమస్య లు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ పెద్దబావి సుదర్శన్‌రెడ్డి, రాళ్ళగూడెం శ్రీనివాస్‌రెడ్డి, సానిటరీ ఇన్స్‌పెక్టర్ యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ ఉప కులాలకు దళిత బంధు అమలుకై పోరాటం




అభివాదం చేస్తున్న ఎస్సీ ఉపకులాల సంఘాల నేతలు చింతల రాజలింగం, రాజమౌళి తదితరులు

**ఉప్పల్, అక్టోబరు 16 ప్రభాతవార్త :** ఎస్సీ ఉప కులాలకు దళి త బందు పథకం కేటాయింపులో నిర్లక్ష్యం వహిస్తున్నారని తెలంగాణ ఎస్సీ ఉప కులాల ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు చింతల రాజలింగం, గౌరవాధ్యక్షులు డా.చంద్రగిరి రాజమౌళి పేర్కొన్నారు. ఈ మేరకు బుధవారం ఉప్పల్‌లో జరిగిన విలే కరుల సమావేశంలో వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం లో ఎస్సీ ఉపకులాల జనాభా 30 లక్షల మంది ఉన్నా అన్ని రాజకీయ పార్టీలు తమను ఓటు బ్యాంక్‌గా వాడుకుంటున్నా యని ఆరోపించారు. తెలంగాణలో జనాభా ప్రకారం తమకు కూడా దళితబంధు పథకం అమలు చేయాలని, పథకం అమలులో ఎస్సీ ఉప కులాలను స్థానిక ఎమ్మెల్యేలు పట్టించు కోవడం లేదన్నారు. ఎస్సీ కులాలు బేడ బుడగ జంగం, మోచి, బైయిండ్ల, హోలియా దాసరి, మాస్టీన్, గోసింగి, చిం దు, డెక్కలి, మావ్‌గార్, పంబల, నేతగాని, బ్యాగరి తదితర కులాలకు సరైన ప్రాతినిధ్యం ఇవ్వడం లేదన్నారు. ఎస్సీ ఉప కులాలకు మూడు ఎకరాలతోపాటు, డబుల్ బెడ్‌రూమ్, పూచీకత్తు లేకుండా రూ.పది లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. దీనిపై పోరాటం తీవ్రతరం చేస్తామన్నారు. ఈ కార్య క్రమంలో డక్కలి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బాణాల మంగేష్ , ఐక్య వేదిక కార్యదర్శి మోహన్, ఉపాధ్యక్షులు బైర్జి యాదయ్య, సంయుక్త కార్యదర్శి రవీందర్, మాస్టీన్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు నాగిళ్ల కిష్టయ్య, కారుని ముత్యాలు, కొండూరి రమేష్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# రూ.46 లక్షలతో నాదర్‌గుల్ - తుర్కయాంజాల్ రోడ్డు : మంత్రి



మంత్రిని కలిసిన యెల్చల మమతా సుదర్శన్‌రెడ్డి తదితరులు

**సరూర్‌నగర్, నవంబర్ 16 ప్రభాతవార్త:** బడంగ్‌పేట్ కార్పొ రేషన్‌లోని నాదర్‌గుల్ నుండి వయా రామాలయం మీదుగా తుర్కయంజాల్ రోడ్డు వరకు దాదాపు 3.80 కిలోమీటర్ల మేర రహదారిని రూ.46 లక్షల వ్యయంతో బిటి రోడ్డుగా నిర్మిస్తున్నామని మంత్రి సబితా ఇంద్రారెడ్డి తెలిపారు. రోడ్డు విషయమై బుధవారం ఉదయం మాజీ సర్పంచ్, మాజీ కౌన్సిలర్ యెల్చల మమతా సుదర్శన్‌రెడ్డి ఆధ్వర్యంలో పలువురు మంత్రిని కలిసి ఒక వినతి పత్రం సమర్పించారు. ఈ మేరకు స్పందించిన మంత్రి మాట్లాడుతూ ఈ నెల 19న వివిధ రోడ్ల నిర్మాణానికి సంబంధించి టెండర్ల ప్రక్రియ జరు గుతుందనీ అందులో నాదర్‌గుల్ నుండి తుర్కయాంజాల్ రోడ్డు కూడా ఉందని ఆమె వెల్లడించారు. దీంతో వినతి పత్రం సమర్పించిన వారు మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కుర్మల్‌గూడ కార్పొరేటర్ బొద్రమోని రోహిణి రమేష్ ముదిరాజ్, నాయకులు జంగయ్య, నరేష్ చారి, శశిపాల్ తదితరులు పాల్గొన్నారు.

# 18న మధురా చారిటబుల్ ట్రస్ట్ మెగా జాబ్ మేళా

**ఉప్పల్, అక్టోబరు 16 ప్రభాతవార్త :** మధురా చారిటబుల్ ట్రస్ట్, ప్రెసెంట్ జెన్ సొసైటీ, శ్రీ భాగ్యనగర్ అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో ఈనెల 18వ తేదిన మెగా జాబ్ మేళా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు మధురా చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షుడు రాగిడి లక్ష్మారెడ్డి తెలిపారు. ఉప్పల్ నియోజకవర్గం పరిధిలోని నిరుద్యోగ యువతీ, యువకులు ఈ జాబ్ మేళాలో పాల్గొనాలని, నాంపల్లి ఎగ్జిబిషన్ మహిళా విశ్వవిద్యాలయంలో సరోజినీనాయుడు వనిత లో ఉంటుం దని తెలిపారు. ఈ నెల 18న ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు జాబ్ మేళా ఉంటుందని, నిరుద్యోగ యువతీ, యువకులు సద్వినియోగం చేసుకోవాల ని సూచించారు.

# మున్సిపాలిటీ వార్డుల అభివృద్ధికి కృషి : చైర్‌పర్సన్ అనురాధ



సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న దృశ్యం

**తుర్కయంజాల్, నవంబర్ 16 ప్రభాతవార్త :** మున్సిపాలిటీ పరిధిలోని వార్డుల అభివృద్ధికి కృషి చేస్తానని తుర్కయంజా ల్ మున్సిపల్ చైర్‌పర్సన్ మల్‌రెడ్డి అనురాధ రాంరెడ్డి అన్నా రు. బుధవారం తుర్కయంజాల్ మున్సిపాలిటీ కమ్మగుడ 18వ వార్డు మధురనగర్‌నుండి వశిష్ఠ కాలనీవరకు రూ. 21 లక్షలతో సీసీ రోడ్డు పనులను పీసీసీ సభ్యులు కాకుమాను సునీల్ ఆధ్వర్యంలో చైర్‌పర్సన్ మల్‌రెడ్డి అనురాధరామిరెడ్డి, వైస్‌చైర్ పర్సన్ గుండ్లపల్లి హరితధనరాజ్‌గౌడ్‌తో కలిసి సిసి రోడ్డు పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు బుధ వారం మాట్లాడుతూ సమస్యలను దశల వారీగా పరిష్కరిస్తా నని మౌలిక వసతులు కల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు నారని కవితశేఖర్‌గౌడ్, మర్రి మాధవి మహేందర్ రెడ్డి, రొక్కం అనితచంద్రశేఖర్‌రెడ్డి, మేతరి అనురాధదర్శన్, కాలనీవాసులు వెంకటరెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, గోపాల్‌రావు, మల్లేష్, ఆరోగ్యం, సత్యం తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల్ ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన కేంద్ర బృందం




ఉప్పల్ ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన కేంద్ర ఆరోగ్యశాఖ బృందంతో జిల్లా వైద్యాధికారి డా.పుట్ల శ్రీనివాస్ తదితరులు

**ఉప్పల్, అక్టోబరు 16 ప్రభాతవార్త :** ఉప్పల్ ఆరోగ్య కేంద్రాన్ని బుధవారం కేంద్ర వైద్య ఆరోగ్యశాఖ బృందం సందర్శించిం ది. ఆరోగ్యకేంద్రంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాల అమలు తీరు, పార్మసీ స్టోర్ రూమ్, ల్యాబ్‌ను పరిశీలించి తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి జిల్లా వైద్యాధికారి డా.పుట్ల శ్రీనివాస్, కేంద్ర అసెస్‌మెంట్ బృందం అధికారులు డా.కార్తీక్, డా.జాగృతి బహుగుణ తది తరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమం లో వారు మాట్లాడుతూ రెండు రోజుల పాటు జరిగిన అసెస్ మెంట్ కార్యక్రమంలో ఆరోగ్య కేంద్రంలో ప్రమణాలు ప్రాథ మికంగా నిర్వహించిన ప్రమాణాల మెరుగుదల కోసం స్వంత నాణ్యత అంచనావేయడానికి, సౌకర్యాలు తీసుకుని వచ్చేందు కు కృషి చేస్తున్నామన్నారు. పెషంట్ హక్కులు, ఇన్‌పుట్‌లు, సపోర్ట్ సర్వీసులు, క్రినికల్ కేర్, ఇన్‌పెక్షన్ కంట్రోల్ క్వాలిటీ మేనేజ్‌మెంట్, అవుట్ కమ్‌ల తదితర సర్వీసులను పరిశీలిం చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డా.సౌందర్యలత, సూపర్‌వైజర్ బోగ ప్రకాష్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# డ్రైనేజీ మంచినీటి సమస్య పరిష్కరించాలని విజ్ఞప్తి



వినతిపత్రం అందజేస్తున్న యాదగిరి తదితరులు

**ఎల్.బి.నగర్, నవంబర్ 14 ప్రభాతవార్త :** కాలనీలో డ్రైనేజీ మంచినీటి సమస్య ఇబ్బందికరంగా మారిందని వెంటనే అవ సరమైన చర్యలు చేపట్టాలని నాగోల్ డివిజన్ జైపురికాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు శ్యామల యాదగిరి విజ్ఞప్తి చేశా రు. ఎల్బీనగర్‌లోని జలమండలి డిప్యూటీ మేనేజర్‌ను జైపురి కాలనీలో గత కొన్ని సంవత్సరాల నుండి ఎదుర్కొంటున్న డ్రైనేజి, మంచినీరు సమస్యను పరిష్కరించాలని బుధవారం యాదగిరి ఆధ్వర్యంలో వినతిపత్రాన్ని సమర్పించారు. డ్రైనేజీ మ్యాన్‌హోల్ విరిగిపోవడంతో పాదచారులు ద్విచక్ర వాహ నదారులు ప్రమాదాలకు గురవుతున్నారని ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. కాలనీలో మంచినీటి సరఫరా పూర్తిగా నిలిచి పోయిందని, మూడు నూతనపైపులు వేయడం వల్ల సమస్య పరిష్కారమవుతుందని వినతిపత్రంలో పేర్కొన్నారు. త్వరలో సమస్య పరిష్కరించేందుకు కృషిచేస్తామని డిప్యూటీ మేనేజర్ హామీ ఇచ్చినట్లు యాదగిరి తెలిపారు. ఈ యొక్క కార్యక్ర మానికి జైపురికాలనీ ఉపాధ్యక్షులు శంకర్, ప్రధానకార్యదర్శి రాహుల్ పోతని, కస్తూరి అశోక్ పాల్గొన్నారు.